Regd. No. H. 18

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 11-8-72

'ఆల్‌విటాల్'

నరముల పటుత్వము, రక్తవృద్ధి, వీర్యశక్తి కలిగించు నూతన శేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ. 5-90 లు

460 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందుల షాపులలోను దొరకును.

కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. శర్మా,

రాయాజీవీధి - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 32

12-8-72 శనివారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

Alfred Hitchcock's

PSYCHO

సైకో

గొప్ప డిటెక్టివ్ చిత్రం - కలర్

కమ్యూనిస్టులకు దేశభక్తుల ముద్ర!

కాంగ్రెస్‌కు తోకగా తయారైనందుకా వీరికి సన్మానం?

(మా హైదరాబాదు విలేఖరి)

స్వాతంత్ర్య దినోత్సవ సన్నాహాలు దేశమంతటా ప్రారంభమైనాయి. ప్రత్యేకం యీ సంవత్సరం యీ వుత్సవాలకు అధిక ప్రాధాన్యతవుంది. ఎందుకంటే ఇది రజతోత్సవ సంవత్సరం.

రాజకీయంగా కాంగ్రెసు 25 సంవత్సరాల క్రిందట ఎంత బలవత్తరమైనసంస్థగా వుండేదో ఈ ఏడు అంత బలంగా తయారయింది. గత సంవత్సరం లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల్లోనే కాంగ్రెసుకు కాయకల్పచికిత్స ప్రారంభమయింది. ఒక్క తమిళనాడులో మినహాయిస్తే యీనాడు కాంగ్రెసుకు ఎదురేలేదు. సరిగ్గా 25 సంవత్సరాల క్రిందట ఇదే పరిస్థితి వుండేది.

అందుకని యీనాడు కాంగ్రెసు సంస్థగానేకాక ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వాన భారత ప్రభుత్వమే యీసారి స్వాతంత్ర్య దినోత్సవాలు భారీయెత్తున జరిపేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

ఆనాడు భారతప్రధాని జవహర్‌లాల్ నెహరూ స్వాతంత్ర్యోత్సవ ఘడియలలో ఆగస్టు 14 వ తేదీ నడిరేయిన చేసిన ప్రసంగం చరిత్రాత్మకమయినది; కమనీయమయిన కవిత్వధోరణిలో అది నడిచింది. ఈనాడు ఆయన ప్రియదర్శిని ప్రధాని ఇందిర తన తండ్రి కన్నకలలు నిజంగా రూపొందించడానికి కృషిచేస్తూంది; ఆయన అసంపూర్తిగా వదలిన దేశ సౌభాగ్య కార్యకలాపాలను పరిజాలికి తెస్తోంది.

పండిట్ నెహరూగారి మార్గదర్శకంగా కాంగ్రెసు నానాటికి ముఠా రాజకీయాలతో నిండిపోతుంటే, ప్రజలనుండి దూరమవుతుంటే చూస్తూ బాధపడుతూ నిస్సహాయుడుగా వుండిపోయాడు. దేశంలో రాజకీయాలన్నీ పదవీ వ్యామోహంతో కలుషితము లయిపోయాయి. ఆయన విదేశాంగవిధానం దేశంలో అభివృద్ధి కార్యకలాపాలకు ప్రోత్సాహమిచ్చేదిగా రూపొందించ లేకున్నాడు. సహజీవనం, అలీన సూత్రాలపై నిర్మించబడిన ఆయన విదేశాంగ విధానానికి చైనాతో, పాకిస్తాన్‌తో పర్యవసానాలు గిటురాయి అయ్యాయి. గోవా స్వాధీనము కావడం అమెరికనులకు కన్నెకట్టింది.

ఈ మార్పులన్నీ ఆయనతోనే వుండి ఇందిర గమనిస్తూనేవుంది. లాల్‌బహదూర్ శాస్త్రి మరణానంతరం తాను ప్రధాని అయిన నాటినుండి యీ రుగ్మతలకు మందులు ఆలోచిస్తూనే వుంది. ఇంతటి తీవ్రమయిన జబ్బులకు సర్జరీతప్ప మరొకమందు లేదనుకుంది. రాష్ట్రపతి జాకీర్ హుస్సేను మరణం ఆమెకు అమోఘమయిన వరప్రసాదమయింది. ఆమెచేసిన ఆపరేషను జాతీయస్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ దేశానికి, కాంగ్రెసుకూ పునర్జీవనం ఇచ్చింది. కొందరు సంశయాత్ములకు మాత్రం లోక్‌సభ ఎన్నికలు అయేవరకు వచ్చిపడుతున్న ఉప్పెనపై నమ్మకం కలుగలేదు. బంగ్లాదేశ్ విమోచనంలో ఆమె చూపిన వివేకం ఆమెకు ఒక విశిష్టస్థానం కల్పించింది. చైనాతో విజయం పొందిన అమెరికా డిప్లొమసీని ఆమె గతి చేసింది.

ఇక దేశంలోకూడా రాజకీయ పక్షాలన్నీ ఛిన్నాభిన్నమైనాయి. కాంగ్రెసుకు షాక్ ట్రీట్‌మెంటు ఇచ్చింది చెప్పకుండా చెయ్యకుండా అన్ని రాజకీయ పార్టీలు ముక్కలుముక్కలయినాయి. కాంగ్రెసులోనుండి వ్యక్తిగత రాజకీయాలతో బయటకు పోయినవారందరూ వేషరతుగా వళ్ళీ పునఃప్రవేశానికి ఆతృత చూపిందారు. ప్రతిపక్షాలుగా వ్యవహరిస్తున్న జనసఘ, స్వతంత్ర, సోషలిస్టు పార్టీలు కుప్పకూలాయి.

ఇంటాబయటాకూడా ఇంతటి ఫలితాలు సాధించిన ప్రధాని ఈ రజతోత్సవాలను పెద్దయెత్తున జాతీయస్థాయిలో జరిపించ పూనుకోవడం సమంజసం. రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలుకూడా యీ కార్యక్రమానికి వత్తాసు ఇవ్వడంలో ఆశ్చర్యం వుంటుంది. కేంద్ర ప్రభుత్వం ఎటొచ్చీ తలపెట్టిన కొత్తకార్యక్రమం స్వాతంత్ర్య సమరయోధులకు పెన్షన్లు.

మిగతా రాష్ట్రాలమాటెలాగున్నా ఆంధ్రప్రదేశ్ 50 మంది స్వాతంత్ర్య యోధులను ఢిల్లీలో సన్మానాలు అందుకోవడానికి ఎన్నికచేసింది. అందులో తెలంగాణా నుండి 18 మంది. వీరందరినీ రాజధానీ నగరం పిలిపించి, ఇక్కడనుండి రెండు బాచీలలో పంపే ఏర్పాట్లు ప్రభుత్వం చేసింది. పదవతేదీన వీరందరికి లాంఛనపూర్వకమయిన సన్మానం జరుపుతుంది.

ఈ సన్మాన సంరంభం చాలమందిలో ఆశలు పాదుకొల్పింది. పెన్షన్లు కావాలనే వారిసంఖ్య పెరుగుతోంది. రాష్ట్రప్రభుత్వం యంత్రాంగం తువ్వవత్తి కదలడంలేదు. జైలుశిక్షలు పడినవారికి సర్టిఫికేట్లు దొరకడంలేదు. ప్రభుత్వం తానుగా యీ సమాచార సేకరణకు కృషిచేయడంలేదు. ఇందుకంతా పైనుండి వచ్చిన ఒత్తిడి కారణంగానేకాక యీనాడు శాసనసభలోగాని, మంత్రివర్గంలోగాని ఆనాడు బాధలు పడినవారు తక్కువ సంఖ్యలో వున్నారు. వీరంతా పెద్దిగా కాంగ్రెసు; సాధు సుబ్రమణ్యం చెప్పినట్లు కల్లుకుండల కాంగ్రెసు. "నేను జైలుకుపోయానర్రోయ్" అని మొత్తుకొని చెప్పితేతప్ప ఎవరికి పడుతుంది? ఉద్యోగులలో కూడా ఉపేక్షభావమే- "ఏం నువ్వు జైలుకు పోతేనేం? అదికాక మరి ఏమైనా అర్హతలున్నాయా" అని అడిగే స్థితిలో వున్నారు

ఏది ఏమయినా రాజకీయాలలో ఎంత మార్పు వచ్చిందంటే నిన్న మనం చెప్పినదీ, విన్నదీ నిజమేనా అనిపిస్తుంది ఉదాహరణకు: నిన్నటివరకు కమ్యూనిస్టులను "రష్యా తొత్తులుగుడు పుత్రులు" అని "మాస్కోభక్తులు" అని విమర్శించాము. "వారికి రష్యా పితృదేశం" అని హేళన చేసినవారుకూడా వున్నారు. ఈనాటికి వారిలో ఎన్నిచీలికలు వచ్చినా కమ్యూనిస్టుపార్టీగా చెలామణి అవుతున్న గుంపు రష్యానుండే తమ ఆదేశాలు, ఆదేశాలు దిగుమతి చేసుకుంటావుంటాయి.

భారతజాతి స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుపార్టీ పాత్ర తెలియనిదికాదు. వ్యక్తిగత సత్యాగ్రహాన్ని బూటకపు ఉద్యమంగా హేళనచేసింది; క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రజాయుద్ధ నినాదంతో భూస్థాపితం చేయాలని ప్రయత్నించింది; స్వయం

—తరువాయి 7 వ పేజీలో

స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భమున మా శుభాకాంక్షలు

ఊర్వశి శిల్క్ షో రూమ్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

మా వద్ద:

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరం, ఆరణి, పట్టుచీరలు; 100% టెరీన్, 644 నైలెక్సు, చినాన్, షిఫాన్ ప్రింటు చీరలు; వరయూరు,మాధవరం,వెంకటగిరి,గద్వాల్ పోచంపల్లి జరీ నేతచీరలు; టెరీన్, టెరి కాటన్, షర్టింగులు, సూటింగులు యింకా ఎన్నో క్రొత్త డిజైన్లతో వచ్చియున్నవి.

మా నూతన వస్త్రాలయమునకు విచ్చేయ ప్రార్థన.

టాటామిల్లు - అప్రూవ్డ్ షో రూమ్

మీకు నచ్చిన అన్నిరకాలు

పట్టుచీరెలు, నేతచీరలు, (6, 7, 8 & 9 Yds) వాయిలు చీరలు, నైలెక్సు చీరలు, 644 నైలెక్సు ప్రింటుచీరలు అన్ని మిల్లురకాలు. బాంబే డైయింగు. మఫత్‌లాల్. డి. సి. యం. అంబికా. ఖటావ్. కాలికో చీరెలు.

STOCKISTS FOR

GWALIOR Suiting - Shirtings

మిల్లువారు నిర్ణయించిన ప్రైజులిస్టు ధరలకే

అన్ని పోరూముల రకాలు

ఒకేప్రదేశంలో దొరకు వీకైక విక్రయసంస్థ

రాయవరపు శంకరయ్య & సన్సు

Phone - 138

ట్రంకురోడ్డు - నెల్లూరు.

తక్కువలాభం— యెక్కువవ్యాపారం— మా ఆశయం

నమ్మకమైన ఒకేధరకు విక్రయించుటే మా ధ్యేయం

Please Visit

Kamadhenu Silks - Chinna Bazaar

జమీన్‌రైతు

శ్రీ పరీధావి శ్రావణ శుద్ధ విదియ శుక్రవారం 11-8-1972

స్వర్ణోత్సవానికైనా....

రేపు 15 తేదీకి దేశానికి స్వాతంత్ర్యంవచ్చి పాతికై అయిదేండ్లు నిండుతాయి. స్వాతంత్ర్య రజతోత్సవ దివసంగా ఆ రోజును జరిగజేస్తున్నారు; గొప్పగా పండుగ జరుపుతున్నారు. 56 కోట్ల ప్రజలకు జాతీయ పండుగ అది.

ఈ రజతోత్సవ సందర్భంలో ఎవరికైనా మొట్టమొదటగా కనవడేది, కనపడవలసింది మనదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్ర; దేశ స్వాతంత్ర్యం కోసంగా ప్రాణాలొడ్డిన, సర్వస్వం త్యాగంచేసిన మహనీయులు. ఆ మహావీరులకు, ఆ జ్ఞాత వీరులకు నమోవాకములర్పించడం, వారిని సంస్మరించడం ప్రతి భారతీయుని ధర్మం. ఎవరి రక్తబలిదానంతో, ఎవరి ఆత్మార్పణతో, ఎవరి త్యాగంతో, ఎవరి సేవతో భారతదేశం స్వతంత్రమైందో, ఆ దేశభక్తులు ప్రతిఒక్కరికీ ఈ ఆనందసమయంలో ప్రణమిల్లుతున్నాము.

ఆరోజులు వేరు; ఆ ఉత్సాహంవేరు; ఆదీక్ష శుద్ధి వేరు; ఆ సేవాభావంవేరు; ఆ విలువలు వేరు; ఆ వాతావరణమేవేరు. అది నిండుహృదయంతో కూడినది, నిష్కల్మష మైనది, ప్రతిఫలాపేక్ష రహితమైనది, పదవీకాంక్షలేనిది, స్వార్థం ఎరుగనిది, ఆత్మసంతృప్తికరమైనది, అమాయక మైనది. ఆ రోజులెరిగి ఈ రోజులను గడుపుతున్నవారు; భార్యాపిల్లలు, తల్లిదండ్రులు. స్థితిగతులు లెక్క చేయకుండా ఆ మహోద్యమాలలో, ఆ పోరాటాలలో దూకి, జైళ్ళలోమగ్గి, అన్నివిధాల చితికిపోయి ఈనాడు అజ్ఞాతంగా అనామకులుగా బ్రతుకులు ఈడ్చుతున్న వారు హతాశులు కాకతప్పదు, నిలువన నీరైపోక తప్పదు.

ఆ వ్యత్యాసాలను తలచుకొని, ఆ విలువలను తలపోసుకొని, గుండె బాధతో వడం,నిర్వీర్యులుకావడం ఈసమయంలో ఉచితమూకాదు, ప్రయోజనమూలేదు. ఆ తరం అట్టాగడచిపోయినా; ముందు తరాలవారికైనా, ముందురోజులకైనా బాగుపడాలని ఈ రజతోత్సవ సంతోష సమయంలో కోరుకుందాం, వర్తమాన భవిష్యత్తుకు బంగారు కలలు కందాం. బుద్ధిపుడితే, మనస్కరిస్తే ఆ మంచికోసం యథాశక్తి కృషిచేద్దాం.

స్వాతంత్ర్యానంతరపు పాతికేళ్లు ఎట్లా గడచిపోయినా, రజతోత్సవ సంవత్సరం మాత్రం కొత్తగాలులతో, కొత్త పోకడలతో, కొత్తఆశలతో కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యంగా మార్చాలనే ఆశయం, ఇంతకాలం ఆశయంగానే నినాదాల రూపంలో కాగితాలమీద వుండిపోగా; ఇప్పుడు దానికి క్రియారూప మిచ్చే ప్రయత్నం, కృషి ప్రారంభమైంది. అది వేగాన్నికూడా పుంజుకొంటున్నది. ఆర్థిక స్వాతంత్ర్యం ప్రసాదించలేని రాజకీయ స్వాతంత్ర్యం వ్యర్థం. ప్రజలకు తిండి, గుడ్డ, నీడ చేకూర్చలేని రాజకీయ స్వాతంత్ర్యం నిష్ప్రయోజనం. స్వాతంత్ర్య రజతోత్సవ సమయంలో ఇవన్నీ కొరతగానేవున్నాయి; ఆర్థికవ్యత్యాసాలు అమాంతంగా పెరిగాయి; దోపిడి విచ్చలవిడి అయింది; అసంతృప్తి, అలజడి, అసహనం ఆకాశాన్నంటుతున్నాయి. ఇదంతా మారాలి; సమానావకాశాలు కలగాలి; సమసమాజ స్థాపన జరగాలి. ఇది సులభసాధ్యమైన పనికాదు; వాగ్దానాలతో, నినాదాలతో, రాజకీయ ఎత్తుగడలతో నెరవేరేది కాదు. ఒక్క పార్టీ, వొక్క వ్యక్తి చేయగలిగేదికాదు. స్వాతంత్ర్య సంపాదనకు ఎంతజనశక్తి, ఎంతటిపోరాటము, ఎంతటిదీక్ష, ఎటువంటి సేవాత్యాగాలు అవసరమైనవో, అంతకుమించి కావాలి అందుకు ఈ శక్తి సహకరించగలమని ఎవరికివాళ్ళు ఈ రజతోత్సవ సందర్భంలో ప్రతిజ్ఞ పూనగలిగితే, స్వర్ణోత్సవం నాటికైనా స్వాతంత్ర్య ఫలాలు సామాన్యజనానికి అందుబాటులోకొచ్చే అవకాశముంటుంది. దేశంకోసం ఆహుతైన వీరులకు మరొకసారి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆ ప్రతిజ్ఞ పూనుదాం!

పాతికేళ్ల వృద్ధురాలు

'రసిక్'

కోటానుకోట్ల కాన్పులతో
కోటానుకోట్ల గర్భస్రావాలతో
పాతికేళ్లకే
కీళ్ళన్నీ సడలివున్న,

అంతులేని దారిద్ర్యంతో
అనుదినమూ పస్తులతో
పాతికేళ్లకే
రొమ్ములెండివున్న,

పన్నుల బరువులు, ధరల బరువులు
కిమ్మనకుండా మోసిమోసి
పాతికేళ్లకే
విల్లులా వెన్నువంగివున్న,

పనికిమాలిన చదువులు
పగలూరాత్రీ చదివిచదివి
పాతికేళ్లకే
భూతద్దాలు ధరించివున్న,

రచ్చలతో, రావిళ్లతో
రకరకాల రణగుణ ధ్వనులతో
పాతికేళ్లకే
బధిరత్వం తెచ్చుకున్న,

ధనమదాంధుల విలాసాగ్నికిన్నాళ్లూ
నరాలసత్తువ నాజ్యమిచ్చి
పాతికేళ్లకే
మూడుకాళ్లపై నడుస్తోన్న,

శతకోటి సమస్యలతో
సహస్రకోటి దుఃఖాలతో
పాతికేళ్లకే
జుత్తంతా పండివున్న,

కన్నబిడ్డల భావినిగూర్చిన
భయాందోళనలతో
పాతికేళ్లకే
ముఖమంతా పాలివున్న,

వేదాంతం బోధితలకు, వాస్తవం మోకాలికి
ఎన్నోముళ్ళు వేసివేసి
నుదురంతా ముడుతలుతేరివున్న,
ఒక చిన్నారి వృద్ధురాల్ని
ఒక పొన్నారి ముసలిదాన్ని
మీరెక్కడైనా
చూచివున్నారా?
చూడకుంటే,
ఇప్పుడైనా కాస్త
కళ్ళువిప్పి తిలకించండి—
ఉదయాస్తాచల సేతు శీతనగ
మధ్యోర్వీభాగంలోనూ
ప్రతిఅంగుళంలోనూ
మీకామె కన్పించితీరుతుంది—

ఈ పాతికేళ్ల ముసలదాన్ని
పాతికేళ్ల పడుచుదానిగా
మార్చగల అమృతాన్ని
కొనితేగల
గరుత్మంతుడెవడో,
మార్చగల సంజీవిని
కొనితేగల
హనుమంతుడెవడో
ముందుకురండి
ఆ మహాత్మునికి నేను
మొక్కరిల్లాలి!

మన్నికకు పొదుపుకు

నిర్మల

[Nirmill]

రబ్బరు బెల్టులనే వాడండి

-: డీలర్లు :-

సాధు నారాయణరావు అండ్ కో.,

సంతపేట - నెల్లూరు.

ఫోన్ నెం. 229.

రైసుమిల్లు సామానులు, బాల్ బేరింగులు,
రబ్బరు బెల్టులు విక్రేతలు.

జనవాణి

శ్రద్ధాంజలి

'అందని అంధకారపు లోతులనుండి
అందాలను త్రవ్వితెచ్చేకవి'
'ప్రపంచంలో ప్రథమడైన
వ్యర్థజీవి కవి'

—ఈ రెండూ నారపరెడ్డి సూక్తులే. అందాలను త్రవ్వితెచ్చే కవి వ్యర్థజీవి ఎలా కాగలడు? నిరాశానిస్పృహలతో ఈ పరస్పర విరుద్ధభావాలను నారపరెడ్డి ప్రకటించాడని అనుకోవలసివుంటుంది. నారపరెడ్డి జీవితంనుండి ముందుతరాల కవులు రచయితలు నేర్చుకోవలసిన గుణపాఠాలెన్నోవున్నయ్.

సాంఘికన్యాయంకోసం 'పేదజనముల చింత ఓ పిచ్చిముంత' అని నిర్భాగ్యుల పక్షాన వాదించి, సమసమాజ సంస్థాపన మహోద్యమంలో అన్నీ మరచి తన యావత్ కీర్తిని కర్పూరంలాగా వెల్గించి, మిత్రులే శత్రువులుగా కనబడినప్పుడు విరక్తిచెంది, ఏ సిద్ధాంతాలకోసం తాను పోరాడాడో ఆ సిద్ధాంతాలే తప్పు అని మరలా వెనుకకునడచి— ఎక్కడా పిడికెడు బూడిదపడకుండా అజ్ఞాతంగా అయోమయ పరిస్థితుల్లో పరిభ్రమించి, ఎన్నిఇబ్బందులు వచ్చినా నిప్పులాంటి ఆత్మాభిమానం చంపుకోలేక నిర్వేదంపొంది, ఆత్మీయులకు, అతని కవితాత్మను గుర్తించిన వరివారికి, విషాదం మిగిల్చి తనువు చాలించాడు నారపరెడ్డి.

'నిజుకచేదిన మనిషి
బ్రతుకుదారులు వెదకె'

అని చాటిన నారపరెడ్డి తన బ్రతుకు దారి తాను వెదుక్కోలేక లోకం దృష్టిలో పడి పోయాడు.

'దొరకగానే విర్వలేదు
దోపిడిదార నేమిలేదు'

అని కమిలిపోయాడు. అభ్యుదయ కవితా పితామహులు, మహాకవులు అనబడేవాళ్ళు కళను వ్యాపారంగా మార్చుకొంటే తప్ప బ్రతుకు వెళ్ళబుచ్చుకోలేని యీ కాలంలో మహదాశయాల గాలిగుప్పెళ్లతో జీవించాలని కలలుగన్నాడు నారపరెడ్డి.

'కలమున కీర్తిశేషులకు కాయములీయ
సమర్థులైన బ్ర
హ్మలు కవిరాజులిద్దరుచున్నము లేరు
గదమ్మ'

అని జాషువా కవి అంతటివాడు వాపోయాడు. కవులకు ఈ నాడు లభించేవి 'అగ్రహారాలు' కావు, 'హారాలు' మాత్రమే.

'నిరాశయే పరిశోధనకే
కవితా వనితాలతా'

అన్నది ఆర్యోక్తి. అయితే పరాశ్రయంలో తప్ప స్వతంత్రంగా జీవించలేని రచయిత విశ్వశ్రేయోసృష్టికి విప్లవరచనలు సాగించగలడా అన్నది సందేహాస్పదమైన విషయం. దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు 'అభినవ సుమతీశతకం'లో అన్నట్లు

'దొరయౌ త సౌమ్యుడైనను
పరాశ్రయము దుఃఖకరము
ప్రాణికి సుమతీ'

అట్టి పరాశ్రయంకంటె నిరాశయమే కవులకు అనుసరణీయమని భావించి, తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొన్న ధైర్యశాలి నారపరెడ్డి.

నాకు చిరకాల సాహితీ మిత్రుడు, కల్లాకపటం ఎరుగని వ్యక్తి పితృతుల్యుడు, ఎవరికి అంతుపట్టని విచిత్ర ప్రత్యేక వ్యక్తిత్వంగల

—కారవ 12వ పేజీలో

ప్రాగ్ లేఖలు—10

రెండు శతాబ్దాలనాటి గ్రామీణ వ్యవస్థ-వ్యవసాయ పద్ధతులు

హెచ్చుతక్కువ రెండువందల సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లా గ్రామీణ వ్యవస్థ ఎట్లా వుండేది? పరిపాలనం ఎట్లావుండేది? రైతు స్థితిగతులేమిటి? ఆనాటి వ్యవసాయ పద్ధతులేమిటి? పంటపొలాల పరిస్థితులేమిటి? ఏవి ఏవి పండించేవారు? ఎట్లా పండించేవారు? పల్లెలను పాలించే అధికారులెవరు? వారిక్రింది ఉద్యోగులెవరు? వారి అధికారాలు, బాధ్యతలు ఎట్లాంటివి? ఇన్నిప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలనిచ్చే చారిత్రక పత్రాన్ని ఈవారం పరిశీలిద్దాం. ఈ లేఖ చాలాచిన్నదే అయినా విశిష్టమైన, చారిత్రక ప్రాధాన్యత గల్గిన లేఖ అని

ఒక పరిశోధకుడు

చెప్పాలి. ఇది వ్రాసిన దొర 'అమీను'—అంటే ఒక తాత్కాలిక రెవిన్యూ ఉద్యోగి. జిల్లా కలెక్టరు ఆదేశానుసారం తనతాలూకా గ్రామాల వ్యవహారాలు, పరిస్థితులు వగైరా వివరాలు (ఖుల్లసు) నివేదిక రూపంలో సమర్పించుకొంటున్నాడు. ఆ కలెక్టరు ఎవరు? ఏ సంవత్సరానికి చెందిన లేఖ యిది? —అన్న వివరాలిందులో లభించవు. '10 తేది దయచేయించిన హుకుం ప్రకారం' వ్రాసుకుంటున్నా నంటాడేగాని సంవత్సరమేదో చెప్పడు.

కాని ఈ లేఖ 1790 ప్రాంతాలకు చెందిందై వుండవచ్చుననిపిస్తుంది. 1790 జూలైలో నెల్లూరుజిల్లా మొట్టమొదటి కలెక్టరుగా డైటన్ నియమింపబడిన తర్వాత, జిల్లా పరిస్థితులను గూర్చి సమగ్రంగా వివరించి, ఈస్టిండియా కంపెనీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం, సదభిప్రాయం కల్గించేట్టు చూడవలసిందనీ; రైతులను వ్యావసాయిక విషయాల్లో బాగా ప్రోత్సహించవలసిందని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆదేశిస్తారు ఆ ఆదేశం ప్రకారం — జిల్లాలోని వివిధ గ్రామాల వ్యవసాయ, పరిపాలన వగైరా వివరాల సేకరణకుగాను డైటన్ జరిపిన సర్వేలో ఈ లేఖ ఒక భాగమై వుంటుందా? గ్రామీణ పరిస్థితులను అవగాహనం చేసికోవాలనే తలంపుతో రెవిన్యూ ఉద్యోగులను ఇలాంటి విషయసేకరణ చేయమని డైటన్ ఆదేశించి వుండవచ్చు. కాకపోతే మరొక విధంగాకూడా ఊహించుకోవచ్చు. 1792లో నెల్లూరుజిల్లా ఈస్టిండియా కంపెనీ వారి చేతులనుండి ఆర్కాట్ నవాబు ఆధిపత్యం క్రిందికి మారింది. మళ్లీ 1801 లో నవాబు హయాం అంతరించి కంపెనీపాలన క్రిందికి వస్తుంది. తర్వాత జరిపిన సెటిల్‌మెంట్ వగైరా రెవిన్యూ సర్దుబాట్లకు సంబంధించిన సర్వేలో యీలేఖ పుట్టివుండవచ్చు. ఏమైనా- పౌను కాలానికి 60, 60 ఏళ్ల క్రితం నాటిదీలేఖ చదవండి—

"మహారాజశ్రీ నెల్లూరు కలెక్టరు దొరగారి సముఖానకు—

నెల్లూరు తాలూకు అమీను వ్రాసుకున్న అర్జీ విన్నపం — మాలి మొకద్దమాను గురించి సరకారు సవుర్లు గ్రామ మిరాశిదార్లు విచారించే పనులన్ను రయితుల

—తరువాయి 8 వ పేజీలో

ఆనాటి సస్యరక్షణ

వ్యవసాయశాఖవారి ఈ క్రింది ప్రకటన చదివితే— నలభైఏళ్ళ తర్వాత సస్య సంరక్షణ విషయంలో మనం ఎంత అభివృద్ధి చెందామో విశదమవుతుంది. 1-6-30 జమీందారీరైతులోని వ్యవసాయశాఖవారి ప్రకటన —

"అన్నివిధముల పైరులకు కీటకముల బాధకలదు. అవిచిన్నవయినప్పటికి విస్తారముగా యుండుటచేత తరచుగా పైరులకు మిక్కిలి చెరుపుచేయును. వర్షపురెక్కల పురుగులు చిన్నవయినను అవి విస్తారముగావడుటచే పెద్ద ప్రవాహమయి పొలములకు చెరుపు

40 ఏళ్లనాటి 'జమీన్‌రైతు'లో....

చేయును పురుగుల విషయముకూడా అటువంటిదే ఒక పురుగు దాని జీవితకాలమెల్ల కొన్ని ఆకులను మాత్రము తినునుకాని లెక్కలేని పురుగుల సంఖ్య పైరులోపడిన అవి అన్నియుకలిసి ప్రతి ఆకును తినివేసి పైరును పాడుచేయును. తనపైరునకు పురుగులచే చెరుపు తగులుచున్నదని ప్రతిరైతుకు తెలుసును దానిని నివారణచేయు మార్గము తెలుసుకొనుటకు అనేక వర్యాయములు కోరియుండును. సర్కారువారు ప్రస్తుతము అన్నిపురుగుల పరీక్షనిమిత్తమై, అందులో ముఖ్యముగా పైరులకు చెరుపుచేయు పురుగుల పరీక్ష నిమిత్తమై ప్రత్యేకముగా ఒక దొరగారిని నియమించియున్నారు వ్యవసాయదారులు భూమిఖామందులు వారిపైరులు పురుగులచే నాశనము చేయబడినను, లేక పురుగు పట్టునని భయము గలిగినను వెంటనే సదరు సర్కారు అధికారికి తెలియచేసుకొని వారిసహాయ కోరవలెను. ప్రస్తుతము ప్రతిజాతిపురుగు బాధను నివారణ చేయుటకు సాధ్యము కాకపోయినను, అనేక పురుగుజాతుల విషయములలో సలహా తీయబడును. ఇదిగాక మితిమీరి పురుగులు పడి విస్తారముగా నష్టము కలిగేసొంతల పురుగులను పరీక్షించి అప్పటి సంగతి సందర్భములను విచారించి తగిన సహాయము చేయుటకుగాను ఈ విషయములలో తెలిసిన యొక ఉద్యోగస్థుడు పంపబడును. సాధారణముగా బాధపంచే పురుగును చూడనిది సలహానిచ్చుటకు వీలుపడదు. 'నా వరిపైరునకు పురుగు పట్టినది. నేనేమి చేయవలెనో దయచేసి తెలుపగోరెదను' అని వ్రాయుటవలన ప్రయోజనములేదు. వరిపైరునకు పట్టు పురుగులలో అధమము పంద్రెండుజాతులు కలవు. గనుక యే విధమయిన పురుగు పట్టినదో తెలియదు. అట్లు తెలియనప్పుడు సలహానిచ్చుటకు వీలుపడదు. పైరులకు బాధకలిగించు నట్టిగాని, బాధకలిగించునని అనుమానించినట్టి పురుగులను మాదిరిగా పంపించవలెను. అప్పుడు ఏజాతి పురుగు నిజముగా నాశనంచేయుచున్నదో

—తరువాయి 8 వ పేజీలో

పత్రికలు

కంపెనీల అధీనంనుండి ప్రభుత్వ స్వాధీనానికి రాకూడదు!

మనదేశంలో 25 కోట్లమంది సాదా జీవితం గడుపుకుని కడుపు నింపుకునే స్థితిలోలేరు. ఈ సంగతి ప్లానింగ్ చిన్న మంత్రి మోహన్ ధారియా పార్లమెంట్‌లో ఆగస్టు 3న జరిగిన చర్చలో ఒప్పుకున్నాడు తక్షణమే దాని విషయమై చర్య గైకొని అడుగునవున్న వారిని పైకి లేవదీయడానికీ, వెనుకబడిన ప్రాంతాలను వృద్ధి చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని ఆయన తెలియచేశారు.

అంతట సోషలిస్ట్ పార్టీకి చెందిన గొరే అర్థశాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ఎ. యం. దాండేకర్ క్రిందివారిని పైకిలాగేటందుకు సూచించిన ఒక మార్గాన్ని వివరించాడు. అందులోని అంశాలు: 1. అందరికంటే పైన వున్నవారు జనాభాలో అయిదు శాతం (నూటికి అయిదుమంది). వీరి ఆదాయంలో పదిహేను శాతం తరిగితే, మిగిలినవారి అభివృద్ధికై దానిని వినియోగించవచ్చును. 2 అట్లే, వారి తర్వాతి సంపన్నులు జనాభాలో అయిదవ శాతం ఎవరైతే వుంటారో వారి ఆదాయాలు ఏడున్నర శాతం తరిగితే దానినీ ఇతరుల అభివృద్ధికై వినియోగించవచ్చును. 3. ఈ తరగతులవారు తమకుతామై తమ ఆదాయాలలోని భాగాలను సమర్పించవలె లేదా ప్రభుత్వం బలవంతాన తీసుకోవలె. ప్రభుత్వం ఏమంటుంది?

అయిదవ ప్రణాళిక నాల్గవదానికంటె ఇబ్బడి వ్యయంతో వుంటుంది గనుక, అప్పుడు సంపన్నుల వద్దనుండి పోగుచేసే వనరులలో పై అంశములను చేర్చే విషయం గమనించబడుతుందని ప్లానింగ్ చిన్న మంత్రి మోహన్ ధారియా సమాధానమిచ్చాడు.

గుత్త వ్యాపారాలు చేసే కొన్ని పెద్ద కంపెనీలను ప్రభుత్వం అయిదవ ప్రణాళికలో వశపరచుకో వచ్చునని కూడా అన్నారు.

గుత్తవ్యాపారుల రహస్యాలన్నీ వెల్లడించవలసిందని దత్ కమిటీని, హజారీ కమిటీని వేశారు. ఆ కమిటీల రిపోర్టు సుబ అత్యద్భుతం అన్నారు. ఆచరణలోకి అవి రాలేదని అందరికీ తెలుసును. కడపట పెద్ద-గుత్త కంపెనీలకు కొత్తగా కొన్ని ముఖ్యమైన పారిశ్రామిక లైసెన్సు లిచ్చారు. కారణమేమంటే వెనుకబడిన ప్రాంతాలలో అర్థిస్తోమత విస్తారంగావుండే కంపెనీలే రిస్కు తీసుకుని పెట్టుబడి పెట్టి పనులు చేయించుకోగలవన్నారు. ఆ కంపెనీల పలుకుబడి సర్కారులో ఎవరెవరిమీద ఎంతెంతవున్నదీ లోతుకువెళ్ళి పరిశీలిస్తేగాని తెలియదు.

మా కొలీకపస్తే మెతకాయలమీద తలకాయలుండవని (heads will roll) అని అందరికీ తెలిసేటట్లుగానే బిర్లా అన్నాడు. ఆ తర్వాత పెద్ద కంపెనీల గొడవలు ఎన్నో బయటపడినవి. చర్యలు తీసుకోవడమే తరువాయి అన్నారు. ఏమైందీ తెలియదు.

వారం...వారం ...లోకసంచారి...

కేంద్ర ప్రభుత్వం నిజంగా తనమాట నిల్పుకుంటే చాలమంచిది. చూదాం పంచమ ప్రణాళిక సమయంలో ఏమవుతుందో?

. . .

ప్రభుత్వం పత్రికల విషయంలో కూడ ఎన్నో కార్యక్రమాలు వేసింది. ప్రస్తుతం, పెద్దపత్రికలపై విధింపబడిన కొన్ని ఆంక్షలపై కోర్టులో దావా నడుస్తున్నది.

—తరువాయి 10వ పేజీలో



నెల్లూరుజిల్లాలో వరికి తీవ్రనష్టం కల్గించిన

అగ్గి తెగులు—నిరోధక సూచనలు

ఎం. వి. ఎస్. ప్రసాద్
ఎ. వెంకటేశ్వర్లు

'పైరిక్యులేరియా ఒరైజే' (Pyricularia oryzae) వల్ల వరి మొక్కలకు 'అగ్గి తెగులు' లేక 'మెడవిరుపుతెగులు' సంక్రమిస్తుంది. (ఈ పైరిక్యులేరియా ఒరైజే—ఒక శిలీంధ్రం). ఇది ముఖ్యంగా ఆకుల మీదవచ్చే తెగులైనప్పటికీ, ఆకుల ఈనెలమీద, వ్రే కాండంమీదకూడా విస్తరించవచ్చు. మెడవిరుపు, కంకులు నల్లబడటం, లేదా రాలిపోవటం లేదా నగం కంకులే విస్తరించడం జరుగుతుంది. ఈ తెగులువల్ల వరిపంటకు 75 శాతం నష్టం వస్తున్నది. ఆకులమీద ఈ తెగులు మచ్చలు మొదట నీలం రంగులోనూ, తర్వాత బూడిదరంగుకు మారుతాయి. మచ్చ సాధారణంగా 'కండె' (Spindle) ఆకారంలో వుండవచ్చు. గింజపట్టకముందు తెగులు వస్తే పంట ఈనటబడిపోతుంది; పట్టిన తరువాత వస్తే కంకులు రాలిపోతాయి. ఈ దశలోనే ఎక్కువ నష్టం కలుగుతుంది. మొక్కదశలో తెగులు సోకితే పంటంతా ఎండిపోవచ్చు. ఈ శిలీంధ్రం 'పైరిక్యులేరిన్'అనే విషపదార్థాన్ని ఉత్పత్తిచేస్తుంది. (బహుశః ఈ విషపదార్థమే తెగులుకు కారణమని పరిశోధకుల భావన.)

ఇటీవల 'ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం'లోని పరిశోధకులు కొందరు దీంపై ప్రత్యేకశ్రద్ధను కనబరుస్తున్నారు. ఈ పైరిక్యులేరియా ఒరైజే వల్ల సంభవించిన అగ్గితెగులు వలన నెల్లూరు, నిజామాబాద్ జిల్లాలలో (1969 లో) పైర్లకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. పై పరిశోధకులు ఈ తెగులు నిరోధానికి 17 శిలీంధ్ర నిరోధకాలను వాడటానికి ఎన్నుకొన్నారు. 'ఐ. ఆర్. 12' రకానికి ఈ తెగులు ఎక్కువగా సంక్రమిస్తున్నందు వలన, దానిపైన ఎక్కువ ప్రయోగాలను, పరిశీలనలను నిర్వహించడం జరిగింది. కొన్ని మొక్కలను విభాగాలుగా విభజించి; ఒక్కొక్క విభాగంపైన- ఈ వ్యాధినిరోధకాలను 4 సార్లు ప్రయోగించడం జరిగింది. ఒక్కొక్క ప్రయోగంలోనూ వీటిని నాలుగు సార్లు 'స్ప్రే' (spray) చేశారు. (వారానికి ఒకసారి చొప్పున; వ్యాధిలక్షణాలు కనబడినప్పటినుండి)

పై పరిశోధనలవల్ల తెలిసినదేమంటే, మొదట "బ్లాస్టిన్" ("Blastin" Penta Chloro Benzyl Alcohol) ను ప్రయోగించి, తర్వాత "హినోసాన్" ("Hinosan - o - Ethyl- s, s- Diphenyl Di Thio phosphate) లేదా, 'కోనెన్' ('Conen'- S- Benzyl, o - Butyl,s - Ethyl Phosphoro Dithiolate) లేదా, "కాసుమిన్" ("Kasumin"- Antibiotic from streptomyceskasu Gaensis) ను "స్ప్రే" చెయ్యవచ్చు. ఇట్లా ప్రయోగించినట్లయితే ఈ తెగులు సమర్థవంతంగా నిరోధింపబడుతుంది.

పై విషయాలపై శ్రీ పి. ప్రభాకరరెడ్డి, శ్రీ ఎస్. వి. పండిట్‌గారలు ప్రత్యేక పరిశోధనలను నిర్వహించి, వాటి ఫలితాలను "సైన్స్ అండ్ కల్చర్", అనే వైజ్ఞానిక మాసపత్రికలో ప్రచురించారు.

రైతు సోదరులు పై విషయాలు తెలిసికొని, నిరోధకాలను సక్రమంగా ప్రయోగించినట్లయితే వారు తమ పైర్లను ఈ అగ్గి తెగులు బారినుండి రక్షించుకో గలుగుతారని మా నమ్మకం.

— —

కొత్తరకం పశుగ్రాసం—ఎస్. బి-21

పాడిపశువులకు ఏడాది పొడుగునా మేలైన పశుగ్రాసము లభించవలెనంటే, దానికి అనువైన పశుగ్రాసపు పంటలను పండించాలి. దీనిని దృష్టిలో పెట్టుకొని కొద్ది సంవత్సరముల క్రితం 'పూసా జయంట్' అనే సంకరరకం గడ్డి రూపొందించబడింది. కాని, ఈ గడ్డిలో కొన్ని లోపాలు కనిపించాయి. ఈ గడ్డిలో ఆక్సాలిక్ ఆమ్లము ఎక్కువగావుంది. శీతకాలములో ఈ గడ్డి పెరుగుదల నిలిచిపోవుటచే ఏడాదిలో తక్కువ పర్యాయములు మాత్రమే కోతకువస్తుంది. దీనిలో ముడి ప్రొటీనులు తక్కువగా (9.58శాతం) లభింపుతాయి.

పశుగ్రాసముగా మొక్కజొన్న,జొన్న, సజ్జలనుండి పోషకపదార్థములు తక్కువగా లభింపుతాయి. దీనివలన వీటిని మేపిన పశువుల పాలదిగుబడికూడా తగ్గిపోతుంది. అందుచేత పోషకపదార్థములను ఎక్కువగా సరఫరాచేసే పశుగ్రాసమును రూపొందించుటకు లూధియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయములో విపులమైన పరిశోధనలు జరిగాయి. దీనివలన వేరు వేరు రకముల నేపియర్ గడ్డిని, సజ్జనుకలిపి 'ఎస్ బి 21' అనే కొత్తరకం గడ్డిని రూపొందించగలిగారు. ఇది పూసా జయంట్ రకం గడ్డికంటె 100 నుండి 200 శాతము ఎక్కువ పశుగడ్డినుంది.


అక్టోబరునెలలో 'ఎస్. బి-21' ని పూసా జయంట్‌ని నాటి చూడగా జనవరినెల వరకూ మూడు, నాలుగు పర్యాయములు కోతకువచ్చింది; పూసా జయంట్ మాత్రము ఒకసారి కోతకువచ్చి, అటు తరువాత శీతకాలములో పెరుగుట మాని

రైతులోకం

వేసింది. వేసవినెలలో పూసా జయంట్ గడ్డికంటె ఎస్. బి- 21 గడ్డి 50 నుండి 80 శాతము ఎక్కువ దిగింది. ఎస్ బి-21 రకం గడ్డిలో ఎక్కువ రసం వుండటమే కాక బాగా ఎదిగినప్పుడు ఒక్కొక్క మొక్కనుండి 5 కిలోగ్రాముల గడ్డి దిగింది. ఈ గడ్డియొక్క ఆకులు బాగా వెడల్పుగాను, పొడవుగాను వుంటాయి.

'ఎస్. బి-21' గడ్డి మేపిన పశువుల బరువు పెరిగింది; మొక్కజొన్న దంటను వేసిన పశువుల బరువు తగ్గిపోయింది. అంతేగాక, పశువులు మొక్కజొన్న దంటు కంటె 'ఎస్. బి-21' గడ్డి తినడానికి ఇష్టపడ్డాయి. 'ఎస్ బి-21' లోని ముడి ప్రొటీనులు 67 శాతము తీర్ణముకాగా,

—కొరవ 10 వ పేజీలో



"నేను మేలురకం విత్తనాలతోపాటు అధిక దిగుబడినిచ్చే గ్రోమోర్ ఎరువులను వాడి, సరిక్రొత్త పద్ధతిలో వ్యవసాయం ప్రారంభించాను. ఆ నాటి నుండి, నా పైర్లన్నిటికీ పూర్తి పోషణ లభ్యమై,నేను ఎక్కువ దిగుబడి, అధిక లాభాలు పొందాను".

ఎక్కువగా పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు మీరు ఖర్చు పెట్టిన డబ్బుకు తగిన ప్రతిఫలం ఇస్తాయి. ఎందుకనంటే :

* వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపంలో లభిస్తుంది.
* వాటిలో వున్న భాస్వరామ్లం నీటిలో పూర్తిగా కరుగుతుంది.
* అవి గుళ్ళు గుళ్ళుగా వుండటం వల్ల ఎరువు వేయడం తేలిక.

నేడు అభివృద్ధిలోకి వచ్చిన ప్రతి రైతు గ్రోమోర్ వాడిన రైతే!

గ్రోమోర్
యూరియా అమోనియం ఫాస్ఫేట్
28-28-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలోనున్న ఫ్యాక్టరీ వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

దేశమే దేవ.
రైతుకు సౌక్యం —
గ్రోమోర్



కోరమాండల్
ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

AIYARS-CF. 371 TL/AF

మా ప్రత్యేక కార్యక్రమం ప్రతి శుక్రవారం రాత్రి 7.45 గంటలకు వివిధ భారతి నుండి వినండి!

పల్లెల వార్తావళి

★★★

కోవూరు కాలేజి

కోవూరు జూనియర్ కాలేజికి ప్రభుత్వం అనుమతించినట్లు, కాలేజి ఆగస్టులోనే ప్రారంభం కాబోతున్నట్లు సమితి అధ్యక్షుడు శ్రీ గాటిరెడ్డి వెంకటరామరెడ్డి చెప్పారు. వెంకటరామరెడ్డి ఈ కాలేజి కొరకు ఇటీవల హైదరాబాదు పోయి, వత్తిడి చేసి వచ్చారు.

ఈ కాలేజి స్థాపనకు నాగరి ముఖ్యమంత్రి కోవూరుకు వచ్చినపుడు మొదటి వాయిదా 25 వేల విరాళం సమర్పించిన దాత శ్రీ కేతిరెడ్డి నారాయణరెడ్డి. రెండవ 25వేలు, మొన్న కలెక్టర్ శ్రీ పార్థసారథికి అందజేశారు. స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంలో జరిగిన పంచాయితీ సమితి సమావేశానికి కలెక్టరుగారు వచ్చినపుడు ఈ విరాళ ప్రదానం జరిగింది. సభకు జి. వ. చైర్మన్ శ్రీ మేనకూరు గోపాల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ వెంకటరామరెడ్డి మాట్లాడుతూ, ప్రకాశం పంతులు జ్ఞాపకార్థం ప్రారంభించబోవు పాఠశాలకు సమితి పక్షంగా పదివేల రూపాయలు విరాళం ఇవ్వగలమని వాగ్దానం చేశారు. కలెక్టరు శ్రీ పార్థసారథి మాట్లాడుతూ, ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవాన్ని ఈ జిల్లాలంతటా మిన్నగా జరుపుటకు అందరి సహకారాన్ని అర్థించారు. ప్రకాశంగారి పేరట హైస్కూలు సమితిలో 3 లక్షల వ్యయంతో ఒక ఆదర్శపాఠశాల నెలకొల్పబడుతుందని, అర్హతగలవారికే అందులో స్థానముంటుందని పార్థసారథి చెప్పారు. (స్వాతంత్ర్య రజతజయంత్యుత్సవ సందర్భం

> దరణికోట హాస్యోక్తులు
>
> **డిక్టేటరు**
>
> దరణికోటవారు క్లాసులో నోట్సు చెప్పకుండా పాఠం చెప్పటానికి కొందరు విద్యార్థులకు అసంతృప్తి. ఒక విద్యార్థి ధైర్యం చేసి అడిగేశాడు
>
> "సార్ మాకు నోట్సు డిక్టేట్ చేయండి లాభంలేదు"
>
> దరణికోటవారి సమాధానం-
>
> "మనది ప్రజాస్వామ్యదేశం. నాకు ప్రజాస్వామ్య వైనమ్మకం. కావున నాయనా! నేను డిక్టేటరును కాజాలను."

హైస్కూళ్లలోకాని, జన్మవాడలలోకాని ఒక పబ్లిక్ స్కూలు నెలకొల్పాలని తీర్మానించింది- సం)

విద్యానగర్ రోటరీ

విద్యానగర్ రోటరీక్లబ్ నూతన కార్యవర్గ పదవీ స్వీకారోత్సవం గత 28 తేదీ జరిగింది. అధ్యక్షుడు శ్రీ టి. రమణారెడ్డి స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య గత సంవత్సరపు కార్యకలాపాలను నివేదించారు. గూడూరు రొటేరియన్ శ్రీ ఎ. శేషారెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి, కొత్త కార్యవర్గంచేత పదవీ స్వీకారం చేయించారు. నెల్లూరు రొటేరియను, గవర్నరు ప్రతినిధి శ్రీ బి. వి. రెడ్డి రోటరీ ఆదర్శాలను గూర్చి వక్కాణిస్తూ ఉపన్యాసం చేశారు.

విద్యానగర్ రోటరీ సభ్యులైన శ్రీ ఎన్. జనార్దనరెడ్డి రాజ్యసభ సభ్యులైనందుకు, శ్రీ [illegible] రెడ్డి శ్రీనివాసులురెడ్డి శాసనసభ్యులైనందుకు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వారికి శుభాకాంక్షలు వ్యక్తం చేసుకున్నారు. శ్రీ జనార్దనరెడ్డి అభినందనలకు కృతజ్ఞతాపూర్వకంగా ప్రసంగం చేశారు.

రోటరీ నూతన కార్యవర్గం: అధ్యక్షుడు డాక్టర్ [illegible] శేషమనాయుడు, ఉపాధ్యక్షుడు- టి. రామనరెడ్డి, కార్యదర్శి- వై. వాసుదేవరావు, సహాయ కార్యదర్శి- టి. వేణుగోపాలరెడ్డి, కోశాధికారి- [illegible] రామకృష్ణారెడ్డి, ఇంటర్నల్ డైరెక్టరు- వై. [illegible], కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టరు- డాక్టర్ ఎస్. వి. శంకర్, క్లబ్ సర్వీస్ డైరెక్టరు- టి. వి. రమణారెడ్డి, వొకేషనల్ సర్వీస్ డైరెక్టరు- డి. బాల కృష్ణారెడ్డి.

...తరువాయి 11 వ పేజీలో

మాటకచేరి

★★ గోపి ★★

★ గరీబి హఠావోకాదు, 'పానీపిలావో'!

★★ హైదరాబాద్‌లో వేమనపై మకోర

దాహం తీర్చుకోడానికి, ప్రాణం నిల్పుకోడానికి గుక్కెడు మంచినీళ్ళుకూడా లేని ఈ పరిశిమాలిన ప్రభుత్వం దారిద్ర్యాన్ని పారదోల్తుందట, పేదవాడి కన్నీళ్ళు తుడుస్తుందట, సర్వమానవ సమానత్వం సాధిస్తుందట, నవసమసమాజం స్థాపిస్తుందట! ఉక్కిరిబిక్కిరవుతున్న స్వర్గానికెక్కిందాయి యొక్క లైనాగి 'గరీబి హఠావో' అని గొంతులు చించుకొని అరిచే ఈ పీకల జనోద్ధారకులను, ప్రజానాయకులను, సోషలిష్ట సోషలిష్టులను నడివీధిలో నిలేసి 'పానీపిలావో' అని అడగండి 'మీ అర్బాటపు నినాదాలింక కట్టిపెట్టి మాకు మంచినీళ్ళు వచ్చే మార్గం చూపెట్టండి మా ఆరువులతో మీ పదవులు నిలస్తాయేమోకాని, మా కడుపులు నిండవు. కడుపునిండా తిండి అడగలేదు మేము, ఒంటినిండా గుడ్డ కావాలని కోరలేదు, భూములు భవనాలు పంచిపెట్టి మమ్మల్ని అందలాలెక్కించండయ్యా అని ప్రాధేయపడలేదు. మంచినీళ్లు .. ఉత్త మంచినీళ్ళు .పచ్చి మంచినీళ్ళు...గుక్కెడు మంచినీళ్ళు-కావాలన్నాం! అదికూడా ఇవ్వలేని ప్రభుత్వం ఒక్క ప్రభుత్వమేనా? సిగ్గుతో తల వొంగిపోవడంలేదా ఆ మాట చెప్పుకునేందుకు? జగన్నాథరథం కదిలి దగ్గరగల్పాలం వలెనే మహానుభావులారా! మాకు కావల్సింది జగన్నాథరథంకాదు, భగీరథ పథకం. దేశాన్ని మరమ్మత్తు చేసి పారేస్తామనే మీరు, ముందుమాకు నీళ్ళు మంచినీళ్లు ఇవ్వండి' అని మోహాన అడగండి చేతకాని ప్రభుత్వాన్ని.

పోయినేడు గూడూర్లో 40వేల జనాభా మంచినీళ్ళకు కటకటలాడి పోయింది. మాటపాగినవాళ్ళ లాట్లతో గుంటల్లోనించి తమ యిళ్ళకు, యిళ్ళమీద యిళ్ళకు నీళ్లు వచ్చించుకొన్నారు. ఉన్న నీళ్ళు ఉన్నవాళ్ళకు వెళ్తే, దిక్కులేని దీనుడు దిగులుపడి చూస్తూ వుండిపోయాడు. వాడికి నీళ్ళిచ్చి కన్నీళ్ళు తుడిచే స్తోమత లేకపోయింది ప్రభుత్వానికి! ఈ సంవత్సరం 35 వేల జనాభాగల కావలిలో మంచినీళ్ల టాంకర్ల చుట్టూ కిటకిటలాడి పోతున్నారు. ఆ మురికినీళ్ళకోసం అల్లాడిపోతున్నారు. సైకిళ్ళమీద, కావిళ్ళుమోసుకొని మైళ్ళకు మైళ్లు పోయి నీళ్ళు తెచ్చుకుంటున్నారు. కాలేజి కరే మూసేశారు; స్కూళ్ళలో పసిపిల్లలు పాపం-గొంతుకొరుకున్న దాహముతో నీళ్ళకాగి వాంతులు చేసుకుంటున్నారు.

ఎందుకీ దౌర్భాగ్యపు పరిస్థితి? దాహమైనప్పుడు బావి త్రవ్వుకునట్లు అప్పటికప్పుడు ఏవో తాత్కాలికపు ఏర్పాట్లు చేసుకొం, టాంకర్లతోనో వాగిన్లతోనో నీళ్ళు దిగుమతి చేయించుకొని-ఎంతకాలం ఈ దిక్కుమాలిన విధానాలతో సమస్యను నెట్టుకవస్తారు? ఈ ఏడు 50 వేలు ఖర్చుచేసి యిబ్బంది తీర్చుకొంటే, వచ్చేఏడు వర్షము లేకపోతే ఈ సదవం వచ్చేదన్న గ్యారంటీ యేమిటి? శాశ్వతమైన పథకమొకటి తలపెట్టి ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం ఎందుకు చేయకూడదు ప్రభుత్వం?

ఎంత అవుతుంది? మహా అయితే 10 లక్షలు, కాకపోతే 15 లక్షలు. హస్తినగాల దొరువులో పెద్ద బావి త్రవ్వి, పైపులైనువేసి కావలికి నీళ్ళు సప్లయ్ చేస్తే 8 లక్షలు ఖర్చవుతుందని 68 లో అంచనా వేశారు. ఇప్పుడైతే 10, 12 లక్షలు కావచ్చు. ఇటీవల హైదరాబాదునుండి వచ్చిన ఒక జియాలజిస్టు కావలి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ సర్వే చేసి, హస్తినగాల దొరువులో విశాలమైన బావులు త్రవ్వితే కావలి టౌనుకు నీళ్ళు కరువే వుండదు పొమ్మన్నాడు. లేక 15 మైళ్లలో వున్న ఉప్పుటేరు నుండి పైపులు వేస్తే 25,30 లక్షలవుతుందట. అది కాకపోతే సముద్ర తీరాన, తుమ్మలపెంట చుట్టుప్రక్కల అరేడు అడుగుల లోతున్నే నీళ్లు పడ్తాయి. దాన్నైనా ఒక పథకంగా రూపొందించవచ్చు. కావలి మునిసిపాలిటీ సంవత్సరాదాయం ఐదులక్షలుంది. కొట్టు కట్టి బాడుగలు రాబట్టుకోవాలనే ఆలోచన కన్నా మంచినీటి పథకం కోసం ఖర్చు చేయడం సముచితంకదా! మిగతామొత్తం ప్రభుత్వం యిచ్చి కావలి పౌరులను శాశ్వతంగా ఈ మంచినీటి కరువునుండి కాపాడవచ్చుకదా! లేకపోతే ఏటేటా ఇదే ధ్యానో అవ్వయిప్పంచి అదుకో వచ్చునే! అసలింతకూ కావలి మంచినీటి

-తరువాయి 11 పేజీలో

జిల్లాలో గృహనిర్మాణ మహాయజ్ఞం

హరిజన, గిరిజన, తదితర పేదవర్గాల ప్రజల సమస్యల పట్ల కలెక్టరు పార్థసారథి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అట్టి, ఇతర కార్యకలాపాలను ఆయన విస్మరించరంలేదు, అశ్రద్ధ చేయడ లేదు. చేయదగిన ప్రతికార్యాన్ని ఆయన అప్పటికప్పుడు నిర్ధారించి చేయిస్తున్నారు. ప్రతిపనికి గడువు నిర్ణయిస్తున్నారు, డ్రైవ్ చేస్తున్నారు. కానీ అవిరామంగా పనిచేస్తున్నారు. మొత్తానికి ఒకవిధమైన చైతన్యం కనపడుతున్నది. మూలబడిన పనులన్నీ ఒక్కటొక్కటి ముందరకొస్తున్నాయి, వేగంగానే కదలుతున్నాయి. కలెక్టరుగారి ఈ వేగాన్ని ప్రభుత్వోద్యోగులే అందుకోలేకుండా వున్నారేమోననిపిస్తుంది. మొత్తానికి పార్థసారథి కలాను గుణమైన కలెక్టరని చెప్పితీరాలి. గమనార్హమైన, హర్షణీయమైన విశేషం- పార్థసారథిగారి దృష్టి పేదలలోనే కాదు, తక్కిన అన్నివర్గాలలో సద్భావం విస్తరించింది, విస్తరిస్తున్నది.

పార్థసారథి ప్రత్యేకంగా పేదల నివేశన స్థలాలు, గృహవసతి పట్ల ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు. వారి స్థితిగతులను స్వయంగా తెలుసుకోడానికి శ్రమ పడుతున్నారు. మొన్న కలెక్టరుగా చార్జి తీసుకున్న మరురోజే, నెల్లూరు టౌనులో పేదసాద నివసించే నీలగిరి సంగం, బట్వాడిపాళెం, అంబేద్కర్‌నగర్, రామిరెడ్డిపేటలను సందర్శించారు. డిప్టీ కలెక్టరు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు, మునిసిపల్ కమీషనరు, తాసిల్దారు వగైరాలను వెంటబెట్టుకొని తిరిగారు. కొన్ని ఇండ్లలోకి పోయి, వారి స్థితిగతులు చూచారు; వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతాలలో నివసిస్తున్నవారికి స్వాతంత్ర్య దినంలోగా ఇండ్లస్థలాలు కేటాయించమని, పట్టాలు వారికి ఇప్పించమని అధికార్లను ఆదేశించారు. పై హరిజనవాడలకు ఆగస్టు 15 తేది లోగా మంచినీటి సౌకర్యం, వీధి దీపాలు వగైరా వసతులు కల్పించవలసిందిగాకూడా ఆదేశించారు.

పార్థసారథిగారు ఈ నాలగు ప్రదేశాలనే చూచినట్లున్నారు. హరిజన, గిరిజనేతర పేదప్రజలనేకమంది చోటులేక, నీడలేక-రైలుకట్టమీద, రోడ్లప్రక్కన, కాల్వగట్లన నికృష్టమైన జీవితాలు గడుపుతున్నారు. ఇటువంటి వారందరి విషయం చేపట్టి, వారికి తగిన వసతి కల్పించడం అవసరం. కూలినాలి చేసుకొనిబ్రతికేవారికి టవునుకు దూరంగా స్థలాలు, ఇళ్ళు కేటాయించినందువల్ల ప్రయోజనంలేదు. దూరంగా వుంటే వారికి జరగదు, అందువల్ల టవునులోనే చోటు చూచి, ధర ఎక్కువైనా సేకరించి, కాలనీలు నిర్మించి ఇవ్వడం బాగుంటుంది. పేదరికము, దరిద్రము హరిజనులు గిరిజనులలోనేకాదు, ఇతర వర్గాలలో కూడా దుర్భరంగా వున్నదనే సత్యాన్ని మరువకూడదు.

, , ,

పార్థసారథిగారు మొన్న కోవూరుకు పోయినపుడు, 450 మంది నిరుపేద కుటుంబాలవారు ఇండ్లస్థలాల విషయం మొరపెట్టుకున్నారట. వీళ్ళందరూ రోడ్ల ప్రక్కన ఇండ్లుకట్టుకొని నివసిస్తున్నవారట; వీళ్ళందరినీ ఖాళీచేయవలసిందిగా రహదార్లశాఖ నోటీసు యిచ్చిందట. కలెక్టరుగారు వీళ్ళకు ప్రత్యామ్నాయంగా స్థలాన్ని చూపించవలసిందని తాసిల్దారు, బి. డి. ఓ. లను ఆదేశిస్తూ; వేరే స్థలం కేటాయించేవరకు వున్న స్థలంనుండి లేవదీయకుండా తాను రహదార్లశాఖాధికార్లతో మాట్లాడగలనని కలెక్టరు హామీయిచ్చారట. ఇది జరిగింది 4 తేది. 7 తేది నాటికే

—తరువాయి 8 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులు

రహదార్లు మరియు భవనములశాఖ

సవరణ నోటీసు నంబరు 1142"/D1/72 తేది 29-7-72

చిట్ టెండర్ నోటీసు

నంబరు 5/72-73

తేది 21-6-1972 నకు గాను సవరణ

ఈ క్రింద కనపరచిన పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 29-7-1972 నుండి 5-9-1972 తేదికి పొడిగించబడినది.

1. ఒంగోలు-చినగంజాంరోడ్డు అభివృద్ధి పథకము క్రింద కిలోమీటరు 21-318 నుండి 36-00 వరకు తారరోడ్డు వంచేయుట.

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు తేది 21-8-1972 సాయంత్రము 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేది 26-8-1972 నుండి 30-8-1972 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా:- ఇతర నిబంధనములలో ఏలాంటి మార్పులులేవు.

సయ్యద్ బాద్‌షా మొహిద్దీన్

సూపరింటెండింగు ఇంజనీరు

ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములశాఖ)

నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

రామేశ్వరంతోటి

సంపూర్ణ సిలోన్ యాత్ర

1972 సెప్టెంబరులో నెల్లూరునుండి మా స్పెషల్ బయలుదేరును.

అందమయిన కొలంబోనగరం, ప్రఖ్యాతినందిన బొటానికల్ గార్డెన్సు; బుద్ధుని స్మారకంగల 'కేండి', జాఫ్నానగరం, రావణుని కోటగల త్రింకోమలై, 47 అడుగుల ఎత్తున్న బుద్ధ విగ్రహంగల 'దంబుల్లా' సీతాదేవి వుండిన అశోకవనంగల 'సీతా ఎలియా' వగైరా ప్రదేశములుగల

విదేశ పర్యటన

ఆలశ్యంచేయక వెంటనే మీసీటును రిజర్వు చేసుకొనుడు.

— వివరములకు —

శ్రీ రామకృష్ణ యాత్రాస్పెషల్ సర్వీసు

7/21 గోపురంవీధి, రంగనాయకులపేట,

నెల్లూరు

ఫోను నెం 922.

నెల్లూరు వాడవాడల్లో

విశ్వకుడు

దేశభక్తులు

భారత స్వాతంత్ర్యం ఆగస్టు 15 తేది సన్మానిస్తున్న దేశభక్తులలో, ఆంధ్ర ప్రభుత్వం మా జిల్లానుండి శ్రీ బొమ్మా శేషురెడ్డి, శ్రీ రావి ఆదిశేషయ్యలను సెలక్టు చేసింది. కలెక్టరు అనుపేర్లు పంపగా, అందులో శేషురెడ్డిని తీసుకొని, ఆదిశేషయ్య పేరును తాను స్వంతంగా కలిపింది. సెక్షను ప్రభుత్వం వీ కొల్లలను తీసుకున్నదో మనకు తెలియదు.

ఢిల్లీ సన్మానం అందుకొంటున్న వీరిరువురితోపాటు, మనం జిల్లాలోని వీరులందరిని పూజిద్దాం!

కాననికరవు

చినుకులేదు. పరిస్థితి భయంకరంగానే వుంది. గ్రాగునీటి కరవు మరీ దారుణంగా వుంది. వశువంతతి పూర్తిగా మైపోయేట్లున్నది. వాటికి నీళ్ళూ లేదు, మేత కూడాలేదు. పైర్లులేవు, పంటలులేవు, వాతావరణం ఎండవేడి, పడమటిగాలితో సెగలుగక్కుతున్నది. జిల్లాలో రిజర్వాయర్ల క్రిందకవ్వ వాగు ఎండిపోయాయి. ఎడగారు పైర్లు మాడిపోతున్నాయి. మొలగొలుకు నాట్లకు ఆశలేకుండా వుంది. ఇది కానని కరువు. దీన్ని ఎదుర్కోవడం, అధిగమించడం సాధ్యమా అనిపిస్తున్నది.

దేముడ్ని ప్రార్థించడం తప్ప గత్యంతరం లేదేమోననిపిస్తు ది!

వృద్ధ శరణాలయం–మదర్ తెరెసా రాక

రోమన్ కాథలిక్ మిషనరీవారు 2½ లక్షలు వెచ్చించి దర్గామిట్టలో 'బాపూజీ వృద్ధశరణాలయం' కట్టించారు. దాన్ని రోజా మదర్ తెరెసాకు అప్పగిస్తున్నారు. మదర్ తెరెసా, బంగ్లాదేశ్‌లో పాక్ సైనికులచేత మానభంగం కావింపబడిన వేలాది అనాధ స్త్రీలకు రక్షణ కల్పించిన సేవామూర్తి. అంతర్జాతీయంగా వృద్ధులు, పేదలు, వికలాంగుల సేవకే జీవితాన్నంకితంచేసిన ఆమెకు నెహ్రూ, కెన్నెడీ, పోప్‌జాన్ అవార్డులువచ్చాయి. దేశదేశాలలో ఆమెసంస్థ 'మిషనరీస్ ఫార్ చారిటీస్' శరణాలయాలు స్థాపించి ఎనలేని సేవ చేస్తూంది. ఆ సంస్థ తరపున ఆంధ్రలో నిర్వహింపబడబోతున్న మొట్టమొదటి శరణాలయం నెల్లూరిది. దీని నిర్మాణంలో నెల్లూరు బిషప్ శ్రీ శౌంరెడ్డి తుమ్మా అభినందనీయమైన కృషిచేశారు. శరణాలయ స్వీకారానికి తెరెసా యీరోజు నెల్లూరు వచ్చారు.

జి. ప. సమావేశం

9 తేది జరిగింది. మేగో రె అధ్యక్షత వహించారు. కలెక్టరు పార్థసారథిగారికి మొదటి సమావేశం. జిల్లా పరిస్థితులు, జిల్లాసమస్యలు ఆయనకు ఎరుకపరచాలని కాబోలు పెక్కుమంది సభ్యులు దీర్ఘోపన్యాసాలుచేశారు; కాని ఆయన ప్రసంగించింతే, జిల్లా విషయాలన్నీ ఆయనకు పూర్తిగా అవగాహనకు వచ్చాయనిపించింది. ఆయన ఉపన్యాసాన్ని అందరూ ప్రశంసించారు.

జిల్లాపరిస్థితి దాయలసీమకంటే అధ్వాన్నంగా వున్నదన్నారు పార్థసారథి. తాను ప్రభుత్వానికి రిపోర్టు పంపిస్తున్నానన్నారు. గూడూరు పైపులైను పెద్దదిచేసి, పుష్కలంగా నీరు సరఫరాచేయుటకు 2 లక్షలు మంజూరుచేశానన్నారు. కావలి నీటికొరత నివారణకు శాశ్వత మార్గాలు అన్వేషించాలని, 20 తేది మునిసిపల్ మంత్రి వచ్చినపుడు ఆ విషయాలు చర్చించగల



నెల్లూరు కొత్త కలెక్టరు
శ్రీ ఆర్. పార్థసారథి.

మటూ, కావలి కాల్వపెస్తే కావలికి నీటి కొరత తీరిపోగలదని వెలిబుచ్చారు. జిల్లా నీటికొరత నివారణకు 3 లక్షలు వచ్చిందని, మరో పదిలక్షలు రావచ్చునని కలెక్టరుగారు చెప్పారు.

రక్షిత మంచినీటి పథకాల విషయం ప్రస్తావించి, కొద్ది ఖర్చుతో పూర్తికాసిన వెన్నో నిల్చిపోయాయని, దీనికి కారణాలందరికి, ముఖ్యంగా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి, తెలుసునని కలెక్టరుగారన్నారు. కలెక్టరుగారి ఈ మాటలనుబట్టి జి. ప. పాలనలో ఈ స్కీముల్లో కుంభకోణమేదైనా జరిగిందా అనే అనుమానం కలుగుతున్నది. ఆ విషయాలను విచారణ జరుపబోతున్నట్లు వారు ప్రకటించడాన్నిబట్టి, ఆ అనుమానం దృఢపడుతున్నది. ఆ వ్యవహారమేదో త్వరలో తెలిసికొందాం!

పార్థసారథిగారు సోమశిల విషయం కూడా ప్రస్తావించారు. దీనికి సంబంధించి పైన పని జరుగుతున్నట్లున్నదని, ఈ ప్రాజెక్టుక్రింద పైర్లపంటల (crop pattern) గూర్చి వివరాలడిగారని, పంపుతున్నామని చెప్పారు.

కోవూరు, ఉదయగిరి హైస్కూలు భవనాలను జూనియర్ కళాశాలల కోసంగా ప్రభుత్వానికి స్వాధీనం చేయుటకు తీర్మానించింది. జిల్లాను క్షామప్రాంతంగా పరిగణించి, కరువు నివారణ కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, క్రాష్ ప్రోగ్రాంక్రింద వెంటనే 20 లక్షలు విడుదల చేయవలసిందిగా కోరింది.

ఇవి జి. ప. సమావేశ విశేషాలు. అధికులు మేగోరెంరి జి. ప. మీటింగు నోటీసు కూడా అందకుండేసు ఆమీరా రైతు వంటి వారి!

జనసంఘం పికెటింగు–మాధవరావు అరెస్టు

నిష్టా జగిమెంటుకు వ్యతిరేకంగా, ఈ రోజు (11 తేది) శ్రీ అన్నదాత మాధవరావు ఆధ్వర్యాన జనసంఘం వలంటీర్లు కలెక్టరాఫీసుముందు పికెటింగు చేశారు మాధవరావుతో సహా 35 మందిని పోలిస్ అరెస్టు చేసింది.

విండుమూరు గొడవ

ఒక దీక్షాట కట్టను విండమూరు పోలిస్ అరెస్టు చేసి, స్టేషనుకు తీసుకొచ్చారట. గ్రామస్తుల గుంపు ఒకటి స్టేషనుకుపోయి వారిని వదలిపెట్టమన్నారట; పోలిస్ వదలలేదట. అంతట వాళ్ళు రాళ్ళురువ్వి, అరెస్టుచేసినవారిని విడిపించుకొని పోయారని; ఆ మీదట పోలిస్ కాస్త గొడవ చేసిందని అంటారు. వచ్చిన గుంపులో ఆ గ్రామ సర్పంచ్ కూడా వుండినాడట.

ఈ సంఘటనకు సంబంధించిన వివరాలేమీ తెలియలేదు.

విద్యుచ్ఛక్తి బాధ

విద్యుచ్ఛక్తి బాధిత రైతాంగం పక్షంగా అభ్యుదయ రైతు సంఘంవారు మొన్న సూపరింటెండింగ్ ఇంజనీరుగారిని కలుసుకొని, సరఫరా అధ్వాన స్థితివల్ల రైతులే విధంగా కష్టనష్టాలకు గురియవుతున్నది వివరించారు. సరఫరా కోత సంగతి అటుంచి, సరఫరా విధానంవల్ల వడుతున్న బాధలు వారి దృష్టికి తెచ్చారు ఎలక్ట్రిసిటీ బిల్లుల విషయంలో అపాకర్యాలు వివరించి, బిల్లు మొత్తాలు ఎం. ఓ ద్వారా స్వీకరించే పాత పద్ధతిని పునరుద్ధరించవలసిందిగాకూడా విజ్ఞప్తిచేశారు.

ఎస్. ఇ. గారు సరఫరా లోటుపాట్లను తాను గమనించానని, నివారణకు వెంటనే చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాని రెండు రోజులు సరఫరా బాగున్నది; మళ్ళీ మొదటి అధ్వాన్నస్థితికే వచ్చింది ఇక ఎవరికి చెప్పుకోవాలి? ఏమిచెయ్యాలి?

కారుకూడా త్రాగిందా?

4 తేది రాత్రి ఎ. డి. ఎక్స్ 8080 అంబాసిడర్ కారు పెన్న బ్రిడ్జిమీద వాళ్ళు తెలియని వేగంతోపోతూ, బ్రిడ్జి దేవళ్లను గుద్దుకొని, ఒకచక్రం దేవట్ల పైకెక్కి నిల్చిపోయింది ఇదేమరి కట్టాకాదైతే, ఆ కారు అమాంతం పెన్నలో పడిపోయివుండవలసింది. గట్టి కట్టడం కాబట్టి దీ డాకుకు ఆ దేవట్లు చెక్కుచెదరలేదు డ్రైవరు షేక్ సత్తార్ అక్కడే మరణించాడు; కారులో ఇంకెవ్వరూలేరు. డ్రైవరు త్రాగివుండినాడట ఆ కారుకూడా త్రాగి వుండుంటే, లేకుంటే అంతగా ఎట్లా పైకెక్కి బీభోకం చేస్తుంది!

ఈ కారు, ప్రమాదానికి ముందు ఒక లారీని, ఒక స్కూటరును కొట్టి దటకాని. పెద్ద దెబ్బలేమీలేవు. మొత్తానికి దీరాతి చిత్రమైన ప్రమాదం ఇది!

లారీక్రింద చావు

9 రాత్రి అల్లూరు బస్టాండు వద్ద ఎ. పి. కె. 7826 లారీకింద సైకిల్‌పై పాతుండిన జనమాల కృష్ణయ్య అనే యువకుడు పడి నుగ్గైనాడు. 18 ఏళ్ళ వయస్కుడు, నవంబర్ లోపలట.

అభినందన

సంగం ఎస్ ఐ ఓ నిజాయితీనిగూర్చి నిష్పాక్షికతనుగూర్చి వివరిస్తూ, వారికి అభినందనలు తెల్పుతున్నారు దూబుకూరు రైతులు దామేగుంట వెంకటరమణారెడ్డి, మెట్టా సుబ్బరామరెడ్డిగారలు.

వారు లంచాలకు, పలుకుబడులకు లొంగకుండా; కొనగ్రామాలకుకూడా నీరు సరఫరా చేయిస్తున్నారని, ఇది అపూర్వమని వారంటున్నారు.

దొంగరవాణా

ఎన్ని నిర్బంధాలు విధించామన్నా, ఎన్ని పట్టుకున్నామన్నా ధాన్యం దొంగరవాణా నిరాటంకంగానే సాగిపోతున్నది. కూడు దిగజితున్న దానినిబట్టి, ఎల్. ఎస్. సి. పాకమని వుంటుందట, ఆపోర్టరీ పాలాతో రవాణా సాగడున్నట్లుగూడా ఒకవదంతి. ఆదేమిటో విచారించండి.

31 తేది 131 బస్తాల మొలగొలుకుల ధాన్యంతో పోతుండిన ఎ. పి. ఎస్. 6059 లారీని, కలువాయి ఎస్ ఐ శ్రీ ఎ. శ్రీహరిరావు పోతకి వద్ద పట్టుకున్నారు.

నెల్లూరు సివిల్ సప్లయిస్ తాసిల్దారు శ్రీ వై వెంకటప్పయ్య, వారి సిబ్బంది 31 తేది బిరువూరువద్ద 100 బస్తాల ధాన్యం లారీ; 1 తేది దవ్వూరువద్ద 110 బస్తాల లారీ; 2 తేది రాత్రి నాయుడుపేట వద్ద తెనాలినుంచి తూకుకు వచ్చిన సంపాదించి, ఆ పర్మిట్ మీద మొలగొలుకు బియ్యం తీసుకపోతుండిన మరొకలారీని పట్టుకున్నారు.

రంగాగారి కాంగ్రెస్ ప్రవేశం రేపే!

ఆచార్య రంగా కాంగ్రెస్‌లో రేపు (12తేది) ప్రవేశిస్తున్నారు.

రంగాగారి ఈ నిర్ణయాన్ని అభినందించడమా? ఆక్షేపించడమా? ధర్మసంకటం!

మైపాడు మానభంగం–12 మందికి శిక్ష

మైపాడు పట్టపు కస్తూరాలై వూటుకూరు దారమూడెమ్మ సినిమాకు పోతుండగా దారిలో పట్టించి, ఆమెను వివస్త్రను చేసి, మానభంగం గావించారని, అభియోగం పాలెంకు సంబంధించిన 12 మంది మీద మోపబడిన నేరాన్ని నెల్లూరు రెండవ అడిషనల్ సబ్జడ్జి మేజిస్ట్రేటు శ్రీ ఎం. హనుమంతరావు విచారించి, ముద్దయిలు 12 మందికీ తలా ఒక సంవత్సరం శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

ముద్దయిల పక్షంగా శ్రీ సి. రంగనాథం, ప్రాసిక్యూషన్‌కు శ్రీ ఓ. రాధాకృష్ణమూర్తి వాదించారు.

ఇది 1971 డిసెంబరులో జరిగిన నేరం. కళ, చంద్రికారాణుల హత్యసందర్భంలో ఆ కాలంలో పత్రికా విలేఖరులు మైపాడు వెళ్ళినపుడు, ఈ మానభంగపు వృత్తాంతంకూడా వినబడింది. ఆమెను ఘోరంగా

—కొరవ 7 వ పేజీలో

Tirumala Tirupati Devasthanams
TIRUPATI

AUCTION NOTICE

Sale auction of the following (Live Stock) will be conducted on 17-8-1972 at 11-00 a m by the Executive Officer T. T. D; Tirupati or any Officer duly authorised by him in the premises of S. V. Dairy Farm, Tirupati. For conditions and other particulars please contact the Superintendent, S. V. Dairy Farm T. T. D. Tirupati.


1.	Sindhi breed animals	48
2.	Cross breed animals	33
3.	Hariana breed animals	16
4.	Murrah breed animals	8
5.	Vartha animalas	2

M. Chandramouli Reddy,
Executive Officer,

PHILIPS

మోసపోవద్దు!

మార్కెట్టులో ఫిలిప్సు డూప్లికేటు బల్బులు, ట్యూబులైట్లు, ఫిట్టింగులు అమ్మబడుచున్నవి. మోసపోవద్దు.



PRESTIGE 15 RB 525
Rs. 498 (Taxes Extra)

ఫిలిప్సు డీలర్సువద్దనే కొనండి.

25 వాట్లు బల్బు రూ.	2-50 లు	4' ఫిట్టింగు ట్యూబుతో రూ.	37-00 లు
40 ,,	2-60	2' ,,	35-00
60 ,,	2-60	4' ఫిలిప్సు ట్యూబు	12-00
100 ,,	2-90	2' ,,	11-00

సాయినాథ అండ్ కంపెనీ, నెల్లూరు.
ఫోను నెం. 78.

కావలెను

నెల్లూరులో మంచి కూడలిగల ట్రంకురోడ్డు, పొగతోట, బృందావనంలలో 1500చ. అ నుండి 2000చ. అ వైశాల్యముగల మిద్దె యిల్లు ఆఫీసుకుగాను బాడుగకు కావలయును.

వివరములకు:-

మద్రాసు మోటారు అండ్ జనరల్ ఇన్సూరెన్సు లిమిటెడ్
17-62, ట్రంకురోడ్డు — నెల్లూరు-1
ఫోను - 388

హరిజన–గిరిజన సభ



6 తేదీ పెన్నగట్టున వున్న గాంధీ ఆశ్రమంలో జరిగిన హరిజన గిరిజన మహాసభలో ఉపన్యసిస్తున్న కలెక్టర్ శ్రీ పార్థసారధి. గిరిజనులకు గొప్పగా సేవచేసి, ప్రస్తుతం కడప కలెక్టరుగా వున్న శ్రీ చంద్రమౌళి కూడా ఈ సభలో పాల్గొన్నారు. వెనుక లక్ష్మీ రామయ్య, బీసుగ నర్సింహారెడ్డి పత్రికలను కూడా చిత్రంలో చూడవచ్చు

కావలిపౌరుల దుర్భర దుస్సహ జీవితాలు

కావలి పరిస్థితి నానాటికీ తీసికట్టుగా వుంది. వర్షాలేవు; ఎండలు మిడిసి కాస్తున్నాయి; దక్షిణ గాలులు విపరీతంగా వీస్తున్నాయి. టాంకర్ల రాకకోసం జనం రాత్రింబగళ్ళు కాచుకోవల్సి వస్తూంది. వస్తున్న జనం వద్దున్న బాధలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది. వచ్చే నీళ్ళు చాలీచాలకుండా వున్నాయి. నీటి కొరత సీళ్ళ దొరకడం గగనమైపోతూంది. అదీకొన్ని వర్డులు వున్నకొన్ని పంపకం చేస్తుంటే అట్టి ఆ మాత్రమైనా సక్రమంగా జరుగుతూంది. పేరుకు 11 టాంకర్లున్నాయి; వాటిలో రెండే ఎప్పుడూ చెడే! ఎప్పుడో ఒకటు కొంచెం టాంకర్లు— రోజూ రిపేర్లని అవి కొంత మిగులుతున్నాయి. మరొక ఐదు టాంకర్లు పంపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది మునిసిపాలిటీ. కాని ప్రభుత్వం సున్న చుట్టింది. రిగ్గులు తెప్పించి మునిసిపాలిటీ బావులకు, ప్రైవేటు బావులకు బోరు వేయించాలని మునిసిపాలిటీ నిర్ణయించి ప్రభుత్వాన్ని అర్థించింది. కావలి నీటి కరువు విషయంలో ప్రభుత్వ మంత్రిమండలి సహాయకారిగా వుంటున్న శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి రిగ్గుల కోసం హైదరాబాదులో తీవ్రంగా ప్రయత్నం చేశారని, రేపోమాపో వస్తాయని అంటున్నారు.

అదిట్లావుంటే. యే వార్డులో చూచినా పెంటకుప్పలు పేరుకపోతున్నాయి. కొన్ని వీధులు అసలు చిమ్మటమున్న లేదు. కాస్త చీకటి పడిస్తే మన కరెంటు దీపాల ప్రాణాలారిపోతాయి. ఈ పొద్దుగాలికి కొన్ని వీధులు గాండాంధకారమయమై పోయాయి. ఈ దిక్కరపరిస్థితుల్లో యిదే సందనుకొని ధరలు చుక్కలమీద కెక్కుతున్నాయి. చాలామంది తమ సంసారాలను పరాయి ఊరికి పంపేసి కాలక్షేపం చేస్తున్నారు. మొత్తమీద కావలి ప్రజలు దుర్భర దుస్సహ జీవితాలు గడుపుతున్నారు.

ప్రభుత్వం నీళ్ళను రేయివ్వలేక పోయింది; కనీసం టాంకర్లనైనా, రిగ్గు కావాలన్నా యింతాలస్యమా? రెడ్ టేపిజమ్ జబ్బు ఎప్పుడు వదులుతుందో యీ ప్రభుత్వానికి!

6 తేది మునిసిపల్ ఆఫీసులో ఆర్. డి. ఓ. శ్రీరామచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో నీటి కరువు శాశ్వత నివారణకోర సంఘాన్ని యేర్పర్చారు. దానికి ఆర్. డి. ఓ. అధ్యక్షులు, శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి కార్యదర్శి, ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ లు, సమితిరాజులు, మునిసిపల్ పాలకులు సభ్యులు. ఇలాంటి సంఘాలు మునుపుచాలా పుట్టాయి. ఈ సంఘమైనా కాస్త పట్టుదలతో పనిచేసి నీటి కరువుతో పోరాడుతుందని ఆశిస్తాం.

— — —నాగా. బి

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

గద్దయాదిరాగం పేరుతో దేశ భక్తులకు పుదులు వేసింది. నిన్న మొన్నటివరకు అదే కార్యాసన కార్యక్రమం అవలంబించడం జరిగింది.

అయితే ఈనాడు ప్రధాని ఇందిర ప్రభుత్వాన్ని తలమీద పెట్టుకొని పూరేగుతోంది. కారణము ఏదయినా అందుకనే ఈనాడు ఢిల్లీ స్వాతంత్ర్యయోధుల సన్మానానికి మన రాష్ట్రంనుండి వెళ్ళే 50 మందిలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మద్దుకూరు చంద్రశేఖరం వున్నాడు; ఒక లక్ష జనుమంది వరకు వున్నారు. ఇంకొక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కంభంపాటి సత్యనారాయణ. లిస్టులో వున్నవారిలో విశాలాంధ్ర వుద్యోగి శ్రీ సి. ఆనందరావు, తెలంగాణానుండి అక్యనమట్ నాయకుడు నరేంద్రజీ వున్నారు. ఇంకా సోషలిస్టులు మొదలయినవారు కూడా వున్నారట.

ఒక్కటిమాత్రం స్పష్టం యీ నాడు సన్మానితులలో చాలామంది 65-75 సంవత్సరాల వృద్ధులున్నారు. కాని ఈనాడు జాతీయ స్థాయిలో జరుగుతున్న సన్మానానికి అర్థం "మీరు దేశభక్తులు" అని గుర్తించుటకదా! గాంధీజీ వుద్యమాల్లో మొదటినుండి పాల్గొన్నవారిలో యీ "కమ్యూనిస్టులు" తప్ప ప్రభుత్వానికి మరెవరూ కనపడలేదా? 1921, 32 సంవత్సరాలలో కాంగ్రెసు వారయితే సరా? కమ్యూనిస్టులకు ఈనాడు ఎందుకంత ఈ "దేశభక్తుల" ముద్ర వేస్తున్నట్లు? దీని కాంతమేమి తిరకమసెళా?

ఐహాళి మార్క్సిస్టులు అంటున్నట్లు ఈ "కామేడ్స్ కాంగ్రెసుకు తోకగా తయారయార"నా? లేక కాంగ్రెసు ప్రగతిశీలక విధానాలను అవలంబిస్తున్నదని ప్రచారం చేసున్నందుకా? అయితే వారు స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొన్నందుకు సన్మానించ కూడదనికాదు దీని తాత్పర్యం. జాతీయ స్థాయిలో జరుగుతున్న దేశభక్తుల సన్మానానికి వీరుగాక మరెవరూ దొరకలేదా అనేది ప్రశ్న—అజ్ఞాతంగావున్న స్వాతంత్ర్య యోధులను ప్రభుత్వం కనుక్కోలేక పోయిందా అనేదిప్రశ్న.

—

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

హింసించడం జరిగిందని, ఆమె హాస్పిటల్‌లో చికిత్స పొందవలసి వచ్చిందని చెప్పారు. అప్పటికి నాలుగు మాసాలైనా కేసుపెట్టలేదు; తర్వాత పెట్టారు.

అజంతా సమ్మె - మూత

దాదాపు నెలరోజులుగా హోటల్ అజంతా కార్మికులు సమ్మెచేస్తున్నారు. బోనసులివ్వలేదని, ఉద్యోగం మానుకొని వెళ్ళిపోయిన ఒకరికి డబ్బు చెల్లించాలని వారి ఆందోళన. నోటీసివ్వకుండానే సమ్మె ప్రారంభించారని, తమ లెక్కలప్రకారం బోనసు ఇవ్వవలసిన అవసరం లేదని, మునుపే లేబర్ ఆఫీసరు నిర్ణయించారని, ఉద్యోగికి డబ్బు చెల్లిస్తామని, లేబర్-ఆఫీసుద్వారా ఆ వివాదం పరిష్కరించుకోవలసిందేగాని సమ్మె న్యాయసమ్మతంకాదని యజమానుల పక్షం వాదం. కొందరు పెద్దలు తమ స్వప్రయోజనాలకోసం యీ సమ్మెను ఎక్కదోస్తూ, సమస్య పరిష్కారంకాకుండా చేస్తున్నారంటారు. 9 తేది నుంచి హోటల్ పెద్దగా మూసేశారు. గోలతో పోవల్సింది గొడ్డలిదాకా రావడం విచారకరం.

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	12. 5 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	2. 9 అ.
నెల్లూరు చెరువు	10. 9 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి 1-కి		740-00
దొంగనంబర్లు	,,	660-00

— —

వీరశైవ కాలేజి బళ్ళారి.

అడ్మిషన్లు

మా కళాశాలయందు పి. యు. సి. (2 సం) బి. ఎ., బి కాం., బి. యస్సి. లకు కొన్నిసీట్లు కలవు. పై కోర్సులు, ఇంగ్లీషు మీడియంలో జరుపబడును. తెలుగు సెకండ్ లాంగ్వేజి.

ఇంటర్మీడియట్ సైన్సు విద్యార్థులు కూడా బి. ఎ., బి కాం. లలో చేర్చు కొనబడుదురు.

అడ్మిషన్లు ఈ నెల 20 వ తేది లోపల ముగియును.

కె. హెచ్. గోపాలకృష్ణారావు,
ఫార్ ప్రిన్సిపాల్,
వీరశైవ కాలేజి, బళ్ళారి.

In the Court of the Subordinate Jduge at Karimnagar.

E P. 23 of 63 OS 9 of 3152 F M. Bujjaiah and others.-D.Hs
B Narasu Bai and Others
—J. Ds.

whereas to recover the decretal amount of Rs.10,200/- in the above execution matter, the under mentioned attached property is to be auctioned on 18-9-72 in Court premises at Karimnagar and for further hearing E. P. is posted on 21-9-1972.

1. House bearing No.1-41/1 situated at Choutapalli. Huzurabad Taluq valued by panchas and the decree-holder at Rs 2000

By Order,
P. PRAKASH RAO,
Advocate for D. H.



ప్రేమాంజలి

నవనీత మనస్కుడు;
అంతస్తులు, ఆడంబరాలు, అరకొరలులేని
స్నేహ సౌజన్యవంతుడు;
ఆర్తులపాలిటి ఆప్తబంధువు
శ్రీ పొన్నలూరు శ్రీనివాసులు రెడ్డి
మమ్ములనంతావిడి స్వర్గవాసియై
10 తేదికి మూడేళ్లు నిండాయి.
ఈ తృతీయ వర్ధంతి సందర్భంలో
మా ప్రేమాంజలి ఘటిస్తున్నాము.

— ఇట్లు —

కాంటినెంటల్ మైకా ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్సు కంపెనీ
కాంటినెంటల్ డై ఎలక్ట్రికల్ సిబ్బంది, శ్రామికులు,
గూడూరు.
మరియు నెల్లూరుజిల్లా జనసంఘము.

ది నెల్లూరు డిస్ట్రిక్టు లారీ ఓనర్సు అసోసియేషన్,
స్టోన్‌హవున్‌పేట, నెల్లూరు-2.

నెల్లూరుజిల్లా లారి యజమానులకు విజ్ఞప్తి

మన అసోసియేషన్ జనరల్ బాడి మీటింగు తే. 14-8-72 దిన సోమవారం సాయంత్రం గం. 5-00 లకు జరుగును. కాన తామందరు తప్పక విచ్చేయ కోరడమైనది.

చర్చనీయాంశములు 1. నూతన కార్యవర్గ ఎన్నికలు 2. మనకు కల్గు సాధకబాధకాలు గురించి ప్రభుత్వమునకు తెలియచేయుట. 3. మన అసోసియేషన్ ఆర్థిక పరిస్థితులు. 4. మనకు పెట్రోలుబంకు కావలసిన అవసరము. 5. ముఖ్యముగా మన ఐక్యత యితర విషయములు గూర్చి చర్చించుకొనుటకు తామందరు తప్పక విచ్చేసి మన అసోసియేషన్‌లో ప్రతిఒక్కరు సభ్యులుగా చేరి మన అభివృద్ధికి పనము గురైనా పాటుపడవలెనియున్నది. కనుక, సోదర యజమానులెల్లరు తప్పక పై సమావేశమునకు విచ్చేసి జయప్రదము చేయ కోరుచున్నాము.

ఇట్లు తమ హితైషులు,
టి. రాఘయ్య,
కార్యదర్శి.

బలాదిలేహ్యం

నరముల బలహీనత, నిస్సత్తువ, గుండె దడ, బ్లడ్ ప్రెషరు మొ॥ పోగొట్టి, బలము రక్తవృద్ధి, వీర్యవృద్ధిని కలిగించును

400 గ్రాముల సీసా రు 11-25 లు

200 గ్రాముల సీసా రు 6-00 లు

అన్ని మందుల షాపులలో దొరకును.

జనార్దన ఆయుర్వేద నిలయం.

కలువాయ (పోస్టు), నెల్లూరు (జిల్లా)

Court of Additional District Munsiff Chittoor

S. C. No. 135/72

O. Gopalakrishnan —Plaintiff

A. Jayaramulu alies Jayaraman S/o. Subbaiah Chetty, Ramanathapuram Village, Seetanjeri post; Tiruvallore Taluk,

—Defendent.

To Defendent:-

Please take notice that the above Suit for recovery of plaint amount is posted to 22-8-72 at 11 A. M. for your notice. If you fail to appear either in person or by advocate the suit will be decided exparte.

—C. Tirumalachari

Advocate for Plaintiff

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 37/71 E. P. 22/72

పి శేషారెడ్డి —డిక్రీహోల్డరు.

ఎం సుబ్బరామయ్య. —జె డెట్టరు.

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టు వారి యెదుట తే 16-8-72 దిన యేలం వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు రి డి యిలాకా, నెల్లూరు టవును, నెల్లూరు మున్సిపల్ యేరియాలో చేరిన వార్డు నెం 15, బ్లాక్ నెం 15/26, అసెస్మెంటు నెం 109 రు గల వెంకట రామాపురంలోని యింటికి హద్దులు:- [తూ] ఈదూరు వెంకటరత్నయ్య యిల్లు, [ప] నరిగిరి సుబ్బమ్మ స్థలం, [ద] రోడ్డు [ఉ] మలిశెం సర్వనారాయణ స్థలం, ఈ హద్దులోని 28½ అంకణములు కాలీ స్థలం యిందులోని రాతిగోడలతో కట్టబడిన తాటియాకులు ల్లు, పైకప్పుసామానులు, కాంపౌండు గోడ తోసహా.

డి. హో. విలువ : రు 3000-00

అమీనా విలువ : రు 10,000-00

—ఆర్. వి. రామమూర్తి.

డి. హో. అడ్వకేటు

నందిగామ డి. ము. కోర్టులో

O. S. No. 97 of 1972

గ్రామపంచాయతీ, గోరంట్ల, రిప్రజెంటెడ్ బై సర్పంచ్ —వాది.

మర్తెల సత్యనారాయణ — ప్రతివాది.

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమనులు ఎన్నిసార్లు కోర్టుద్వారా జారీ చేసినను అమలు కానందున, కోర్టువారు తిరిగి 25-8-72 తేదికి వాయిదావేసినారు. అందువల్ల ప్రతివాది వాయిదారోజున ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై ఆక్షేపణలున్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్పు చేయబడును.

— కె. వి. ఆర్. నరసింహారావు,

వాది అడ్వకేటు

పసిరికలు-

-కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్

రంగనాయకులపేట – నెల్లూరు.

గృహనిర్మాణ యజ్ఞం

(5 వ పేజీతరువాయి)

20 ఎకరాలస్థలం చూచి, దాని అక్విజిషన్ కు తాసిల్దారుగారు ప్రపోజల్స్ పంపారట. ప్రపోజల్స్ కార్యరూపం పొందటానికి ఇంకెంతకాలం పడుతుందో; బహుశా 15 తేది నాటికే ఆ 450 మందికి ఇండ్ల స్థలాలు కేటాయించబడినా ఆశ్చర్యం వుండదు!

చూదారా, ఎంత చురుగ్గా పనిచేస్తున్నారో అధికార్లు! చెరకును బెల్లం పెట్టమని ప్రతివలాడితే ఎవ్వరూ పెట్టకుగదా!

, , ,

హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులవారి గృహవసతికి గృహ నిర్మాణ కార్యక్రమం ఒకటి దేశమంతటితో పాటు జిల్లాలోనూ అమలు జరుగుతున్నది. 1971-72లో జిల్లాలోని 68 గ్రామాలలో 1810 ఇళ్లు మంజూరై కొన్నిటి నిర్మాణం పూర్తి అయింది, కొన్ని జరుగుతున్నాయి. ఇవి వ్యక్తిగతంగా యిచ్చేవి కావు; కాలనీలుగా నిర్మాణమయ్యేవి. ఒక్కో ఇంటికి రూ 1800లు ఖర్చవుతుంది. ఇది అప్పుక్రింద పరిగణింపబడుతుంది. ఇల్లు పొందేవాడు అప్పును ఇరవైసంవత్సరాల్లో తీర్చుకోవాలి. అంటే సంవత్సరానికి నూరు నూట ఇరవై రూపాయలు చెల్లించుకోవలసివుంటుందన్నమాట.

జిల్లాలో మంజూరైన 1810 ఇండ్లలో దాదాపు 1500 ఇళ్లు పూర్తి అయినట్లున్నాయి. పూర్తిఅయిన కాలనీలకు ప్రారంభోత్సవం జరుగుతున్నది. నెల్లూరు టవునులో మూడుచోట్ల మొత్తం 71 ఇండ్లు మంజూరు కాబడినాయి. ఇందులో సంజీవయ్యనగర్ గా మారిన పాతవెంకటేశ్వరపురం (పెన్నకు ఉత్తరపువైపు) లో మాత్రం 45 ఇళ్లు పూర్తయ్యాయి. భగవతిపాళెం అనేచోట 17 ఇళ్లు మంజూరయ్యాయట అదెక్కడో, వాటిస్థితి ఏమిటో కాని. బ్రహ్మానందపురం మాత్రం మొండిగోడల స్థితిలోనే కనపడుతుంటుంది. అక్కడ 19 ఇళ్లు శాంక్షన్ అయ్యాయట. 1972-73కి ఎన్ని ఇండ్లు శాంక్షన్ అయ్యాయి అనే సమాచారం తెలియలేదు. మొత్తానికి ఇదొక మహాయజ్ఞమే. జిల్లాకు సంవత్సరానికి రెండువేల ఇండ్లు నిర్మిస్తే, పేదవాళ్ళందరికి నీడ రావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందో!

కలెక్టరు పార్థసారధి ఈ వారంలో పొదలకూరులో ఒక హౌసింగ్ కాలనీకి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కాలనీలో 30 ఇండ్లు వున్నాయి; విశాలమైన రోడ్డుతో రెండు వరసలలో ముచ్చటగావుందికాలనీ. ఐదు బ్లాకులు వేరుబడ్డాయి. ఈ కాలనీకి పి. సి. సుబ్బారెడ్డి హరిజన హౌసింగ్ కాలనీ అని నామకరణం చేయబడింది.

ప్రారంభోత్సవ సభకు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతవహించారు. ఆయన భూసంస్కరణలను అమలు జరపడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కలెక్టరు శ్రీ పార్థసారధి ప్రసంగిస్తూ హరిజన గిరిజనాది పేదప్రజలు ధైర్యంగా ముందుకువచ్చి, ప్రభుత్వం కల్గిస్తున్న సౌకర్యాలను పొందవలసిందిగా కోరారు. ఆత్మవిశ్వాసంతో పురోభివృద్ధి చెందవలసిందిగా ప్రబోధించారు.

శాసనసభ్యుడు సుబ్బుల వెంకటరత్నం నాయుడు; ఇందుకూరుపేట, రాపూరు సమితిప్రెసిడెంట్లు, ఆనం భక్తవత్సలరెడ్డి, ఎం. ఆదినారాయణరెడ్డి గారలు ప్రసంగించారు. సభారంభంలో పొదలకూరు సమితి ప్రెసిడెంటు శ్రీ కాకాణి రమణారెడ్డి కలెక్టరుకు స్వాగతపత్రం సమర్పించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ రేగ రామగోపాలరెడ్డి ప్రభృతులు సభకు హాజరయ్యారు.

10 తేది గూడూరు సమితి తుమ్మూరులో 30 ఇండ్ల కాలనీకి కూడ కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రౌఢలేఖలు

(3 వ పేజీతరువాయి)

యొక్క హవాలాన్నూ, వాగినే వయినాలను కయిఫియతున్ను బిల్లాసు తెలియదాయనంశివదల్ని యీ నెల ౧౦ తేదిన దయచేయించిన హుకుం ప్రకారం తమ దర్శనకు వివరం కాగలందులకు యీ క్రింద వ్రాసుకుంటున్నాము.

యీ పరగణాకువారు సమేతు అరవై అయిదు గ్రామములు సమేతు వాటిలో ఆరు సర్వ అగ్రహారములున్నూ మూడు బిల్ మక్తా అగ్రహారములున్నూ రెండు కట్టుబడి అగ్రహారములున్నూ మూడు బిల్ మక్తా మొఖాసాలున్నూగాక తతిమ్మా నలభై తొమ్మిది ఫక్తు అమాని గ్రామములు వీటివల్ల పాలుకు యాభైవేల రూపాయలు శిస్తు అవుతున్నది–వీటి గొప్ప కొంచములు వరసను గ్రామం వకటింటికి ముప్పై అసాములు మొదలుకొని నూటి పర్యంతం కదం రయితులు వున్నారు వీళ్ళలో మోతుబరి అసాములు అసామి ౧కి ౧ విరిది కట్టరకలు మొదలుకొని ౧౦ వరియంతం మధ్యస్తమయిన అసాములకు మూడు రకలు మొదలుకొని అరింటి పర్యంతమున్ను నాదారు అసాములకు పొక యెద్దు పొంటి అరక యీ ప్రకారం వున్నది-యీ నాదారు రయితులకు యితరుల సహాయం లేనిది తమ పొలాలు దున్నుకోలేరు గనుక వకరయితుకు తమరు సహాయించి అతని పొలాలు దున్ని అతని అరకలదాత తమ పొలాలు దున్నించుకుంటున్నారు-యీ విషయమందు వొకరి పరస్పరం వుంటున్నది గనుక యెవరి పొలాలలో పండిన పంట వారే అనుభవిస్తున్నారు–పెద్దకాపు అయినవారు గ్రామ వ్యవహారం యావత్తు విచారించడమున్నూ రయితులలో వుండే కలతలు తాను పరిష్కరించడమున్నూ పోలయిను పనలు చూడడమున్నూ మరిన్ని తన గ్రామంలో జమ కావలశిన సర్కారు పయికం వసూలుచేసి అమీను వద్దికి అంపిస్తూవస్తారు-గ్రామకరణం పెద్దకాపుతో కలసి వ్యవహారం విచారిస్తూ ఆయా రయితుల యొక్క వ్యవసాయపు లెఖ్ఖలున్నూ యింకా అందున గురించిన కమాయిషు యావత్తున్నూ వ్రాస్తూ వుంటాడు-వీళ్ళతోకూడా వడ్లవాడు, కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి, మాదిగెవాడు, వెట్టివాడు, ప్రాయశా ప్రతి గ్రామంలోనున్నూ వుంటున్నారు వీండ్ల చేసే చాకిరి నిమిత్తం వీళ్ళకు మాన్యాలు అయినా వుభయరాశినకయిళ్లవద్ద మేరలు అయినా జరగుతూ వుంటున్నది–

సర్కారుకు దస్తు అయ్యే నానాదినసు పంటలున్ను నాల్గుతరహాలుగా యేర్పడి వున్నది. అందులో మొదటిది అనగా వల్లములో అన్నివిధముల యినవరి మహసూలున్ను రెండోది మెట్ట – జొన్నలు నువ్వులు ఆముదాలు ఓడ్లాముదాలు గ్రితి మొక్కజొన్నలు కందులు శనగలు పులవలు పెసలు మొదలయిన మెరకదినుసులున్ను మూడోది జరీబు పొగాకు మిరప పసుపు వెల్లుల్లి నీరుల్లి చిరగడం మొదలయినవిన్ని అవుతున్నది-నాలుగోది ఫలవృక్షాలు అనగా కొబ్బరిచెట్టు వెలగచెట్టు కురుడుచెట్టు చింతచెట్టు మొదలయినవి వల్లనచేతివాయ తతిమ్మా వరి మహసూలుకు చెరువులు కాలువలు వగయిరాల నీటి అనరాలవల్ల చాలా రావలశిఉంటున్నవి– మెరక దినుసులున్ను యావత్తు అప్పుడప్పుడే కురిసే వర్షముల వల్లనున్ను మంచుల్లనున్ను పండుతున్నది– జరీబుకు మోటలతో నూతులతో నుంచి నీళ్ళు తోడుతారు. యీ పంటలన్ని ఫలానికి రావడానికి వచ్చినట్లుగానే అందనాదార్లు అందమ చూచినతరువాత రయితులు మహసూలుకోసి కుప్పలు వెయ్యడము నకు శెలవు యివ్వడమవుతున్నది– అటు పిమ్మట రయితుదార్లను దగ్గిరపెట్టుకొని గల్లాకయిలు చేయించి సర్కారు అంచారా నకు అర్ధకాలాని ధరప్రకారం రయితుల వద్ద పయికం వసూలుచెయ్యడ మవుతున్నది– గనుక దర్శనకు వివరం నిమిత్తం మనవి వ్రాసుకున్నాను–చిత్తగించవలెను."

(నం 418 వాల్యూమ్ 2 పేజి 531 నుండి 534)

రెండువందల యేళ్ళ క్రితం నెల్లూరు తాలూకాలో పండించిన పంటల్లో చాలా యీనాడు పండించడంలేదు. ఆ నాటికి 'ఎకరం' అన్నది వాడుకలోకి రాలేదు. ఒక అసామి స్తోమత అరకల లెక్కల్లో అందనా కట్టేవాళ్ళు 'గ్రామ మునసబు' అనే పదంకూడా అప్పటికి వాడుకలోకి వచ్చినట్టులేదు. పెద్దకాపు అనేవాళ్ళు అతని విధులు యిప్పటి మునసబువిధులు. పొలాల్లో తరగతులు, వాటి వ్యవసాయ పద్ధతులు యీ లేఖ రేఖామాత్రంగా వివరిస్తుంది. పంట కోతకువచ్చిన తర్వాత 'అంచనాదారు' అనే పద్యోగొకడు వచ్చి గ్రీన్ సిగ్నల్ యిస్తేనే రైతులు కోతకు వుపక్రమించేవారన్నమాట.

— —

40 ఏళ్లనాటి...

(3 వ పేజీతరువాయి)

తెలుసుకొని, తగిన వుపాయములు తెలుపబడెను. జీవముతోయున్న పురుగులను ఒక గ్రద దబ్బీలోగాని, సత్తుదబ్బీలోగాని వేసి కొంచెము నలిపిన కాకితపు ముక్కలను, అవి తిను ఆకులనుగాని, కాడలుగాని మార్గములో ఆహారమునకు ఆ డబ్బీలో వేసి టప్పాలో రిజిష్టరుచేయని బంగీ (unregistered parcel) పంపవలెను. సత్తుడబ్బీ దొరకనియెడల ఒక వెదురు గొట్టములో జీవముతోయున్న పురుగులనువేసి కార్కుమూతిగాని గుడ్డమూతగాని అమర్చి పంపవచ్చును. మూత గట్టిగాయుండునట్లు జాగ్రత్తగా చూడవలెను. బంగీమీద ఎంటమాలజిస్టుగారి విలాసము కాకుండా పంపువారిపేరు విలాసమును వివరముగా వ్రాయవలెను. ఆ బంగీతోగూడా వేరే యుత్తరములో పంపబడిన పురుగులను గురించి తమకు తెలిసినంత, ఏ పురుగు పట్టినది, ఏ విధముగా పైరును హానిచేసినది, ఎంతవరకు నష్టముకలుగ జేసినది, ఎప్పుడు మొదట కనగొనబడినది, ఇందుకు మునుపు ఎప్పుడయినను యీ చీడపట్టినదిలేనిది, మొదలగు వివరములు స్పష్టముగావ్రాసి పంపవలెను. పురుగులకు సంబంధించిన యీ ఉత్తరమును బంగీ యుత్తరము యీ దిగువ విలాసమునకు వ్రాయబడవలెను.

—వ్యవసాయశాఖా ప్రచురణము"

ఈ ప్రకటనను బట్టి చూస్తే, వ్యవసాయశాఖలో సస్యసంరక్షణ అనేది అప్పుడప్పుడే ప్రవేశిస్తున్నట్లు వూహించుకోవలసి వస్తున్నది. వ్యవసాయశాఖే అప్పటికి ఇంతగా విస్తృతంకాలేదు. ఇప్పటివలె తాలూకాకు ఒకరేసి వ్యవసాయ శాఖాధికార్లు లేరు; ఇంత జిల్లాకు కలిసి ఇద్దరు ముగ్గురు మాత్రం వుండేవారట. వ్యవసాయశాఖ పనికూడా ఇప్పటివలె అభివృద్ధి చెందలేదు. విత్తనాలు, బండి పట్టాలు, పారలు నాగేళ్లు సరఫరా చేయడం ఆనాడు వ్యవసాయశాఖ చేసుండిన ముఖ్యపనుల్లో కొన్ని. ఆకుపచ్చిరొట్ట ప్రాముఖ్యతను వివరించి జీలుగ, జనుము వంటివి ప్రవేశపెట్టింది అప్పటి వ్యవసాయ శాఖ. అప్పుడు రసాయనిక ఎరువులు లేవు– వేరుశనగపిండి, వేపపిండి వుపయోగించినందువల్ల కలుగగల లాభాలను వివరించి ప్రచారంలోకి తెచ్చింది అప్పటి వ్యవసాయశాఖ. అనిరంగానే పైర్లకు వచ్చే తెగుళ్ళకు, చీడలకు సంబంధించి కూడా 'నాటువైద్యం' విరివిగా చేసేవుండేది. అప్పుడప్పుడే సస్యరక్షణ ఇకు సంబంధించికూడా శాస్త్రీయ పద్ధతులు ప్రవేశపెట్టబడుతున్నట్లు వ్యవసాయశాఖ వారి పై ప్రకటనను బట్టి అర్థంచేసుకోవాలి.

అప్పటికి ఇప్పటికి పోల్చుకుంటే ఎంత మార్పు! పరిశోధన, విజ్ఞానం ఎంత ముందుకుపోయాయి! అనువంశిక ప్రైర రకాలు; అధిక దిగుబడులు; మనుషులకు వచ్చే 'యాంటిబయాటిక్' మందులు; రసాయనిక ఎరువుల అద్భుత ఫలితాలు— ఒక్కటేమిటి వ్యవసాయానికి సంబంధించిన అన్ని రంగాల్లో, అన్ని విషయాల్లో వూహించని అభివృద్ధి జరిగింది గొప్ప అభివృద్ధి వెనుకటి రైతుకు, ఏ కొత్త పద్ధతిని అనుసరించడానికి ముందుకు రాని రైతును, సాంకేతికంగా తయారు చేయడం సాధ్యపడింది. ఇంత పురోగమనం జరిగినదానికి అందుకు వ్యవసాయ శాస్త్రజ్ఞ నేరా, వ్యవసాయశాఖ కూడా అభినందించదగినది!

—

పంచాంగం

శ్రావణమాసము

1972 ఆగస్టు 10 తేది మొదలు సెప్టెంబరు 7 తేదివరకు శ్రావణమాసము.

వృష్టిలక్షణం

ఈ మాసం వర్ష లక్షణం సింహాగా రవి దోషాదిక, వర్షయోగాల్సా. ఇది శ్రావణ బహుళ షష్టి ఆగస్టు 30 తేదీ వరకు వర్షం కురియుట దుర్లభం. సప్తమి 31 తేదీ... వర్షయోగం, వర్షం కురియు యోగం...

వాస్తుముహూర్తం

ఆగస్టు 24 తేది శిరోభిత్తి. క్షీరకర్మ, గృహారంభం, గృహప్రవేశం, దేవాలయారంభం, దేవతాప్రతిష్ఠ వాస్తువ హూర్తం ముహూర్తం...

మఘకార్తె

ఆగస్టు 16 తేదిరాత్రి గం. 10-46 లకు మఘకార్తె ప్రవేశం

ఆగస్టు తిథులు

12 శని	తదియ	ఉ.	10-31	గం. వ
13 ఆది	చవితి	మ.	11 26	,,
14 సోమ	పంచమి	మ	12 44	,,
15 మంగళ	షష్టి	మ	2-17	,,
16 బుధ	సప్తమి	సా.	4 03	,,
17 గురు	అష్టమి	సా.	5 51	,,
18 శుక్ర	నవమి	రా.	7-38	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

— —

సర్వచర్మ వ్యాధులకు

స్త్రీల కుసుమవ్యాధులకు

(తెల్లమైల మొదలగు వ్యాధులకు)

శాశ్వత నివారణ

దీర్ఘ వివరములకు వాడినవారి ముల తెలుపుడు 25 పైసల కవరుపై మీ అడ్రసు వ్రాసిపంపండి.

మంజు ఆయుర్వేదనిలయము,

(ప్రద్ధరేవసంగం బిల్డింగ్స్)

శ్రీనివాసఅగ్రహారం,

నెల్లూరు-1.

లక్ష్మి ఇంగ్లీష్ మీడియం

అండ్

కిండర్ గార్టన్ స్కూలు

సంతపేట - నెల్లూరు.

మా స్కూలులో పనిచేయుటకు అనుభవమున్న B. Ed. గాని లేక సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయిని కావలెను 16-8-72 లోగా అప్లికేషను పంపుకోవాలి.

— వివరములకు —

కరస్పాండెంటు.

ఎం. జి. ఆర్. కు శివాజీకి విభేదాలే లేవట!

★ 'ప్రజానాయకుడు' సెన్సార్ అనుమతి పొందలేదు!

★ న్యూస్‌దొరకని వాణిశ్రీ పుట్టినరోజు పండుగ

★ 'నీతి–నిజాయితీ' తుస్సుమనిపోయింది!

★ 'కాలంమారింది'లో రాజేశ్వరరావు పాడినపాట–ఎన్నాళ్లకు!

"భారత్" ఎం.జి.ఆర్.కు సన్మానం!

ఎం. జి. రామచంద్రన్‌కు భారత్ అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని సౌత్ ఇండియా ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు, వారి ఆవరణలోనే ఘనమైన సన్మానాన్ని ఏర్పాటు చేశారు. కిందటి వారం ఆ సంఘాధ్యక్షుడు శివాజీగణేశన్ కావటమూ, ఆయన అధ్యక్షతనే యీ సన్మానం ఏర్పాటు కావటంవల్ల గొప్ప సంచలనాన్ని కలిగించింది మద్రాసులో! కారణం– ఆ యిద్దరూ రాజకీయంగా చెరొక పార్టీకి చెందిన వారవటమూ, సినిమా రాజకీయాల్లో యిద్దరూ చెరొక గ్రూపును కూడగట్టుకు, ప్రేక్షకుల్లో కూడా రెండు వర్గాలు ఏర్పడటమూ!

రాజకీయ ఈ రెండువర్గాల అభిమానులూ విపరీతంగా వచ్చారు ఆరోజు. వేదికమీద జయలలిత, సరోజాదేవి, విజయకుమారి, రామారావు, హిందీ నటుడు రాజ్‌కుమార్ దర్శకుడు శ్రీధర్ తదితరులుకూడా ఆసీనులైనారు.

ఉపన్యాసాలు సాధారణంగా జరిగిపోయాయి. శివాజీగణేశన్ అధ్యక్షోపన్యాసంలో – తాను అమెరికానుంచి తిరిగి వచ్చినప్పుడు ఎం. జి. ఆర్. తన మామూలు అధ్యక్షతన సన్మానించారు. అందువల్ల తనకు బ్రహ్మాండమైన స్వాగతాన్నిచ్చారని, ఈనాడు ఆయనకు భారత్ అవార్డు వచ్చినప్పుడు తాను ఆయనకు అభిమానిగా వున్నానని, తానే యీ సన్మానం చేయటం సంతోషంగా వుందని అన్నారు.

మిగతా ఉపన్యాసాల్లో చెప్పుకోదగ్గవేమీలేదుగాని, నటుడు ఎస్. ఎస్. రాజేంద్రన్ మాట్లాడుతూ తమిళ పత్రికలవారిని దులిపేశారు. ఉపన్యాసంలో చాలా తీవ్రంగాకూడా మాట్లాడారు. ఎం జి ఆర్ కు శివాజీకి ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, రాజకీయంగా యిద్దరికీ వేర్వేరు అభిప్రాయాలుండటంలో తప్పులేదని, అంతమాత్రాన పత్రికలవారు వారిద్దరిమధ్య అగాధాన్ని సృష్టించి, తమ బ్రతుకుతెరువు చూసుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. తాను శివాజీగణేశన్‌తో నటించానని, తనకు ఏ కష్టం యిబ్బంది వచ్చినా శివాజీ యింటికి వెళ్లివస్తానని, అలాగే ఆయనకు తోచకపోతే తన దగ్గరకు వస్తారని, అనేక సంఘటనల్ని సోదాహరణంగా చెప్పారు. అలాగే ఎం. జి. ఆర్. శివాజీ కూడా మాట్లాడుకుంటూనే వుంటారని, పాపం ఈ విషయం పత్రికలవారికి తెలీదని అన్నారు.

రాజేంద్రన్ మాట్లాడుతుంటే వేదికమీద ఆసీనులైన రామారావు యిబ్బందిగా ముఖం పెట్టారు! సన్మానానికి సమాధానం చెప్తూ ఎం. జి. ఆర్. కూడా భారత్ అవార్డును గురించికన్నా, తనకూ శివాజీగణేశన్‌కూ ఎలా భేదాభిప్రాయాలు లేవని, పత్రికలవారే సృష్టిస్తున్నారని రాజేంద్రన్ ధోరణిలోనే మాట్లాడి, 'మాయిద్దరి మైత్రి ఇలాగే వర్ధిల్లుతుంది' అని నమస్కారం పెట్టారు!

ఇదంతా చూస్తే అంతా ఒక ఫార్సులాగా వుంది ఇద్దరికీ అభిమాన సంఘాలున్నాయి. రెండూ పటిష్టమైనవే! ఈ ఇద్దరి ఆశీర్వాదం లేకుండానే అవి వుంటున్నాయా? ఈ ఉపన్యాసాలు ఎవర్ని మోసగించడానికి? మధ్యలో పత్రికలవార్ని ఫూల్స్ చేయటమా? వారిని ఫూల్స్‌ను చేద్దామని ఈ మహానటులే ఫూల్స్ అయిపోవటంలేదా? ఈ ప్రశ్నలు నాలాంటి వారికి చాలామందికి కలిగాయి!

మన తెలుగు దేశంలో కూడా రెండు వర్గాలున్నాయి. అవసరంవస్తే యిద్దరూ యిదే విధంగా మాట్లాడినా ఆశ్చర్యపోవలసిన అవసరంలేదు.

"ప్రజానాయకుడు" యిక్కట్లు!

నాగభూషణం నటిస్తున్న 'ప్రజానాయకుడు' చిత్రం సెన్సారు ఇబ్బందులకు గురిఅయింది. మద్రాసు సెన్సారు ఆఫీసు వారు చాలా 'కట్స్' పెట్టారని, అందుకే ఢిల్లీ సెన్సారుకు వెళ్లారు. వాళ్ళు పూర్తిగా చిత్రాన్నే త్రోసివేశారు. ఇక మిగిలింది ఢిల్లీ మంత్రిత్వశాఖకు వెళ్లటమే అదే చేస్తున్నారు. ఢిల్లీ వ్యవహారమంటే చాలాకాలం పడుతుంది.

ఇంతకీ ఈ యిబ్బంది ఎందుకొచ్చిందంటే– ఈ చిత్రంలో రాజకీయ నాయకుల మీద విసుర్లు చాలా వున్నాయట! అందునా ఒకపాత్ర మరీ దారుణంగా వున్నదట! ఏమైనా యిదికూడా ఒక పబ్లిసిటీయే!

వాణిశ్రీ పుట్టినరోజు!

వాణిశ్రీ ఆగస్టు 3 వ తేదీన పుట్టిందట! ఇన్నాళ్ళూ ఈ విషయం ఎవరికీ తెలీదు. తనను ఉత్తమ నటిగా ఎన్నుకున్నారని కూడా తెలియచేసింది.

ఇలాంటి సందర్భంలోనే, గత సంవత్సరం కె. ఆర్. విజయ ఒక పార్టీయిచ్చింది. ఆరోజు ఆమె పత్రికలవారితో చక్కని గోష్ఠి జరిపింది. ఎంతో బాగుంది. కాని వాణిశ్రీ యింటి దాకామీద ఈ వేడుక జరపటంలో స్థలం చాలలేదు కాబట్టి ఇది చిలుకాలేదేమో కూడా!

నీతి - నిజాయితీ

సంతోష్ ఫిలింస్‌వారి 'నీతి - నిజాయితీ' చిత్రాన్ని చూశాను. ఈ చిత్రం నిర్మాణంలో షష్మదిమొదలు ఏదో బ్రహ్మాండమైన సందేశాన్నిస్తుందని, అవార్డుపొందే చిత్రమని ఎన్నో అనుకున్నాం!

కాని తెరచూస్తే కథ చాలా సాధారణమైనది. ఇందులో సతీష్ అరోరా ఒక మూగవాని పాత్రను ధరించారు. ఈ కథలో ఈ మూగవానిపాత్రవల్ల ఒరిగేది లేదు. మూగవాడు కాకపోయినా కథ అదే విధంగానడవటానికి అభ్యంతరమేమీలేదు. మూగవాడైనంతమాత్రాన ప్రేక్షకుల సానుభూతిని అదనంగా పొందిన సంఘటన ఏదీ లేదు. ఇక మిగిలిన కథ–కరీల్లో పత్రాలు దాయటం - వాటిని వెతుకుతూ నాగ

—తరువాయి 10 వ పేజీలో

.. చిత్రజగత్

బ్రహ్మానందరావు

నా కైనా ఎలాతెలిసిందంటే – ఆరోజున ఆమె తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ, ఇంగ్లీషు పత్రికల వారినందర్ని తన యింటికి ఆహ్వానించి విందు భోజనం ఏర్పాటుచేసింది కాబట్టి!

తారలు పత్రికలవారిని ఆహ్వానిస్తే భోజనాలకు మాత్రమే వెళ్ళరు. ఏదైనా న్యూస్ దొరుకుతుందేమోనని వస్తారు. కాని ఆరోజు అది శూన్యం. ఇంగ్లీషులో ప్రింటుచేయించిన కృతజ్ఞతాపత్రాన్ని అందరికీ అందించింది. అందులో మద్రాసు ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ వారు తెలుగు తమిళ చిత్రాల్లో

మీరు ఆత్మపరాయణులు కావచ్చు ....అయితే

తాత్కాలిక, భవిష్యదవసరాలకు మిగుల్చుకోండి: బ్యాంకులో కొంత బ్యాలన్సు దాచుకునేందుకు మీరు కృషి చేయాలి.


ఇలాంటి స్వార్థం వాంఛనీయ లక్ష్యసాధనలో తోడ్పడుతుంది.

కుటుంబ కృతజ్ఞత మీకు లభిస్తుంది.

దేశానికికూడా అది ఉపయోగపడుతుంది. సౌభాగ్యంకోసం బృహత్తర ప్రాజెక్టులు నిర్వహించటంలో వ్యక్తులు పొదుపుచేసిన మొత్తాలు సహాయంగా ఉంటాయి.

మీ కోసం పొదుపు చేయండి — దేశానికి సేవ చేయండి

జాతీయ పొదుపు
మొత్తాల
వ్యవస్థ



davp 72/156

హిందీచిత్ర విచిత్రాలు

రాజ్‌కపూర్ కొత్తచిత్రం

కపూర్ కుటుంబం ఇటీవల మానసికంగా బాగా నలిగిపోయింది. పదిరోజుల వ్యవధిలో పూజనీయులైన కుటుంబ పెద్దలిద్దర్ని పోగొట్టుకొన్నది. పృథ్వీరాజ్ కపూర్ కుటుంబానికి పెద్దమాత్రమేకాదు; మార్గదర్శకుడుకూడా! ఆయన మరణించిన కొద్దిరోజులకే ఆయన సతీమణి రమ సరాని స్వర్గస్థురాలైంది. ఈ సంఘటనలు కపూర్లను బాగా కదిలించేశాయి. ఆరెండు పెద్దతలలు లేంలోపం ఆర్. కె. ఫిలిమ్స్ కొత్తచిత్రం 'ధర్మ-కర్మ' మహూర్తంలో కొట్టొచ్చినట్టు కన్పించింది. ఆర్ కె వారి చిత్రం పృథ్వీరాజ్ శుభాశీస్సులతో ప్రారంభం కావటం ఆనవాయితీ. ఇకపైరాబోయే చిత్రాల్లో ఆ దృశ్యం పడదు; పృథ్వీరాజ్ ఛాయాచిత్రాన్ని మాత్రమే చూడగలం.

ఉత్సాహానికి పుట్టినిల్లు కపూర్ల కుటుంబం. ఎంత మానసిక వ్యధతో ఆ కుటుంబ సభ్యులు నలిగిపోతున్నా, ఎప్పటిఉత్సాహంతోనే కొత్త చిత్రం ప్రారంభించారు ఆ చిత్రానికి రాజ్ కపూర్ నిర్మాత. ఆయన కుమారుడు, హిందీ రంగంలో మంచి డిమాండ్ వున్న హీరో రణధీర్ కపూర్ ఆ చిత్రంలో ముఖ్యపాత్ర ధరించడమేగాక; దర్శకత్వంకూడా వహిస్తున్నాడు. రణధీర్ మేనమామ ప్రేమనాథ్ మరొక ముఖ్యపాత్ర ధరిస్తున్నాడు. ముహూర్తం షాట్‌లో బంధువర్గమంతా పాల్గొన్నది. షమ్మికపూర్ క్లాప్ కొట్టాడు; శశికపూర్ కెమెరా స్విచ్ ఆన్‌చేశాడు. ఈ ఐకమత్యమే కపూర్ల ప్రత్యేకత!

పృథ్వీరాజ్‌పై రెండుచిత్రాలు

ఒ.గ్రాడేష్‌మీద డాక్యుమెంటరీ చిత్రం తీసి అఖండఖ్యాతి నార్జించిన సుఖదేవ్ స్వర్గీయ పృథ్వీరాజ్ జీవితం ఆధారంగా ఒక పెద్దచిత్రం, మరొక రెండు రీళ్ళచిత్రం నిర్మించబోతున్నాడు. రెండు రీళ్ళ చిత్రం పృథ్వీరాజ్ పుట్టినరోజు నవంబరు 3 తేదిన విడుదలవుతుంది

దేవానంద్ ద్విపాత్రాభినయం

కొత్తనీళ్ళొచ్చి పాతనీళ్ళను కొట్టిపారేస్తున్నా ఏమాత్రం చలనంలేకుండా నిలబడగల్గిన నటుడు దేవానంద్. ఆయనతరం నటులు చాలామంది నిష్క్రమించినా ఆయనింకా వెలుగుతూనే వున్నాడు. ఇరవైఏళ్ల దేవానంద్‌తో నటించిన తారలు ఈరోజు అడను లేరు ఆయనలాగానే హీరోపాత్రలు ధరించిన వారిలో కొందరు యిప్పుడు వృద్ధపాత్రధారులయ్యారు. దేవానంద్ మాత్రం నిత్యయవ్వనంతో, నిత్యోత్సాహంతో ప్రేక్షకుల నాకర్షిస్తున్నాడు. అదే ఆయనలోని గొప్పరహస్యం!

ఇప్పుడు దేవానంద్ ఎనిమిది చిత్రాల్లో నటిస్తున్నాడు. మంచి డిమాండ్‌లో వున్నాడన్నమాట! 'బనారసీబాబు' అనే చిత్రంలో దేవ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.

ఫిర్ భీ- అత్యుత్తమచిత్రం

'అమ్మా– నీవు ఎళ్ళీ పెళ్ళిచేసుకో!'– కన్నకూతురు తల్లికిచ్చిన సలహాయిది. ఆ కూతురు లోకంతెలియని పసిపాపకాదు; పెళ్ళీడుకొచ్చిన నవయువతి. తల్లి వైధవ్య జీవితం తొలగి చిగిర్చాలని, ఆమెముఖంలో ముత్తయిదువ ఛాయలు చూడాలని ఆ కుమార్తె తపలాటం. అందుకే ఆ వివరీతపు కోర్కె కోరింది. 1971 ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డు పొందిన హిందీ చిత్రం 'ఫిర్ భీ' లోని సంఘర్షణ యిది. తల్లీకుమార్తెల హృదయవ్యథ, మారే కాలంతో తమ మానసిక స్థితిని సమన్వయం

–తరువాయి 10 పేజీలో



యం. శ్యామ
B. Sc. (Home Science)

వీరు వున్నతవిద్యకై అమెరికాలోని అయోవా యూనివర్సిటీ (IOWA UNIVERSITY)లో డాక్టరేటుచేస్తున్న వీరి భర్త

డా. మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి M. S.

గారివద్దకు 21-7-72 తేదీ బయలుదేరి పోయారు. ఈమె కావలి అసిస్టెంటు ఇంజనీరు డి. రాధాకృష్ణారెడ్డిగారి కుమార్తె.

స్వాతంత్ర్య రజితోత్సవ శుభాకాంక్షలు

మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఫోన్: 421 Estd: 1944
డీలర్లు: బెన్నీ, మెట్టూరు.

ఆకాంక్ష

"వాస్తుప్రియ" రామచందర్ (సాధూరాంజీ గృహమ్, హరనాథపురం, నెల్లూరు-3) గారిచే నా గృహాన్ని నవరించుకొన్నాను. నేను అన్ని రంగాలలో నాకు కలిసివస్తున్నది. భగవంతుణ్ణి వారి అభివృద్ధికై ప్రార్థించుచున్నాను.

జమ్మలమడక
శ్రీరామచంద్రమూర్తి,
కోర్టు పెయింట్సు,
నెల్లూరు-3.

పెద్దాపురం డి॥ ము॥ కోర్టులో

Sc. 206 of 70 E. P. 194 of 71

వేము రత్నమ్మ —డి. హో.
కోలా మంగయ్య —జె. డి. అర్.

పై నెంబరు డిక్రీబాకీకి జె. డి. అర్. బాబాకు యీ దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని పై కోర్టువారియెదుట 5-9-72 తేది ఉదయం 11 గంటల లగాయతు వేలం వేయబడును. కావలసినవారు పాడుకోవచ్చును.

షెడ్యూలు: తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం సబుడి॥లో చేరిన పెద్దాపురం గ్రామం తాలూకు 15 వ వార్డులో డోర్ నెం. 12-72 రు అసెస్మెంట్ నెం. 4924 గల పెంకుటి యిల్లు స్థలంకు హద్దులు: [తూ] కోలా దుంగయ్య యిల్లు 3 గ జములు 2-74 మీ. [ద] వేముల సూర్యనారాయణగారి ఇల్లు 20 గ. 18 28 మీ. [ప] కోలా అప్పస్వామి యిల్లు 3 గ. 2.74 మీ. [ఉ] రాజవీధి 20 గ. 18-28 మీ సదరు హద్దులమధ్య స్థమైన యిల్లు యింటి పైకప్పు, తలుపులు ద్వారబంధములు, ఖాళీస్థలం అందలి నానా విధ ఫలవృక్షములు వగైరానహా. వాటి కిమ్మతు రూ. 250 లు. పైకి వాడి పూరా హక్కు లోబర్చవలసినది పిమిన్ని శేషు.

—దావలి కృష్ణారావు, అడ్వకేటు.

వారం...వారం.. (8వ పేజీకొరవ)

ఆ గొడవకు మేము పోదలచుకోలేదు.

మాకు కావలసింది ఒకటే. ఈ దేశాన్ని సర్వోదయ సమాజంవైపుకు తీసుకపోవలెనని మహాత్ముడు భావించారు. అందుకై ఆయన ఒక్క అడ్వర్టైజ్మెంట్ లేకుండా ఒక వారపత్రికను నడిపినారు. దేశమంతటా దానిలోని సంగతులు తెలిసిపోయేవి. గాంధీ ఉద్యమం, గాంధీజీ భావాలు, ఎప్పటికప్పుడు జరిగే సంఘటనలపై మహాత్ముడు గావించిన వ్యాఖ్యలు ప్రజలను ఆకర్షించినవి. అటువంటి ఆ పత్రికలో రాకముందే ఆ విషయాలు ప్రపంచమంతటా ప్రకటితమైనవి.

నెహ్రూ హయాం వచ్చేసరికి నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను జాతీయోద్యమం కోసం జాతీయవాదులచేత నడిపించడం జరిగింది. పెద్దనెహ్రూ 'ఇండిపెండెంట్' అనే పత్రికను కొన్నాళ్ళు నడిపినారు. ఇట్లే అనేకతావులలో అనేకమంది నడిపినారు. హిందూ, ఎక్స్‌ప్రెస్, బొంబే క్రానికల్, అడ్వాన్స్, లిబర్టీ, ప్రతాప్, అమృత బజార్ పత్రిక, ఆంధ్రపత్రిక, స్వరాజ్య వంటి పత్రికలు ఆ విధంగానే అవతరించినవి. బ్రిటిష్ ప్రభుత్వంతో మనం పోరాడిన సమయంలో మిగిలిన పత్రికలన్నీ కూడా జాతీయోద్యమాన్ని బలపరచినవిగానే వుండినవి.

స్వరాజ్యం వచ్చినతర్వాత దేశాన్ని సర్వోదయసమాజ్ లేదా సోషలిస్టు సమాజ్ వైపుకు నడిపే కర్తవ్యం వుండెను. మొదటిది గాంధీజీవద్దనే మిగిలిపోయింది. రెండవది, సర్దార్ పటేల్ కాలధర్మం చెందే వరకూ పైకి రానేలేదు.

ఇలాగా పారిశ్రామిక - ఆర్థిక స్తోమత వున్నవారు పెద్ద పత్రికలను స్థాపించివేశారు. వాటిశక్తి అధికమైనది. బుద్ధిపూర్వకంగా అటువంటి పత్రికలు సోషలిస్టు సమాజ స్థాపనకు కలిసివస్తవా? రానపుడు చేయవలసిందేమి?

ప్రభుత్వాలు- ప్రజలు సోషలిస్టు. జనవృతికి సోషలిజంపద్దనే పార్టీలకు ప్రజాస్వామికంలో స్వేచ్ఛ వుంటుంది. అటువంటి పత్రికలకు అవకాశం వుండవలసినదే. కాని సోషలిస్టు సందేశాన్ని అందించే పత్రిక లేదే?

అందుకోసం పత్రికల స్వామ్యంలో మార్పులు తేవాలని ప్రభుత్వం వైపునుండి కొన్ని ప్రతిపాదనలు వచ్చినవి. ఈ మార్పులతో బెదిరించి పెద్దపత్రికలను తక్షణంగా ప్రభుత్వపు అదుపులోకి తెచ్చుకోవడం తగనిదని. కాని, దేశం ఏ దిశలో పురోగమిస్తున్నదో ఆ దిశకు సాయపడే పత్రికలు ఎక్కువగానూ, ఇతర అభిప్రాయాలు వెల్లడించే కొన్ని పత్రికలకు గూడా అవకాశంవుండడం న్యాయం.

దినపత్రిక అంటే మాటలుగాదు. దానికి కావలసిన స్తోమతను కల్పించడం, ఎడిటర్ల స్వాతంత్ర్యాన్ని కాపాడడం చాల అవసరం.

అభ్యుదయ భావాలు లేక స్వతంత్ర భావాలు కలిగిన ఎడిటర్లు కంపెనీల పత్రికలలో పనిచేయడం కష్టం. కాని, విధిలేక వాటిలోనే వుంటున్నారు.

పత్రిక ఒక పరిశ్రమా, వ్యాపారమా? అది పాఠశాల వంటిది. సైన్యం వంటిది, పోస్టాఫీసువంటిది, రహదారి వంటిది. జనప్రతికి అది కంపెనీ కంట్రోల్ నుంచి సర్కారీ కంట్రోల్‌లోకి రాకూడదు. సర్కార్ వారికి తాళం వేయడం పత్రికపనిగాదు. పత్రికకు సాయపడవలసినది సర్కార్ విద్యుక్తధర్మం. పత్రిక తన సంకల్పాన్ని స్వీకరించవలెను. పత్రికకు లభించే సాయం ఎడిటర్ స్వేచ్ఛను భంగపరచేదిగా వుండకూడదు.

ఈ ధోరణిలో సవ్యంగా భావుకులైన వారు ఆలోచిస్తే బాగా వుంటుంది.

ప్రభుత్వం శ్రద్ధ వహించిన అంశాలలో విద్య ఒకటి. రాధాకృష్ణన్ నివేదిక మొదలు కొఠారీ నివేదికవరకు అన్నీ సమగ్రంగా వున్నవి కాని ఆచరణలో ఎంతవరకు ప్రభుత్వం విద్యారంగంలో సరియైన పద్ధతిలో పురోగమించింది మన మెరుగుదుము. అందువల్లనే కేరళలోవలె ప్రతిష్ఠంభనవస్తే, ప్రభుత్వం పునఃపునః ఆలోచిస్తున్నది.

సెక్యులర్ రాజ్యంలో ఒక మతంవైపు నుండిగానీ, ఒక పరిమితమైన సంఘంవైపునుండిగానీ విద్యాసంస్థలు నడవరాదు. సెక్యులర్ పద్ధతికి సమీపంగా వుండేది రామకృష్ణమిషన్ నడిపే విద్యాలయాలు. అందుకు సైతం అభ్యంతరం ఎవరికైనా వుంటే, అన్ని విద్యాలయాల, విశ్వవిద్యాలయాలు ప్రభుత్వంగానీ లేక ప్రభుత్వానుమతి పొందిన విద్యాసంస్థలు గానీ (మత - కులాతీతమైనవి) నడపవలెను. లేదా, ఏ మతానికి సంబంధించని విశ్వవిద్యాలయాలపరంగా విద్యనందు నిర్వహించండి. సర్కారీ కంట్రోల్ కూడా అప్పుడు విశేషంగా వుండదు.

సోషలిజం - సెక్యులరిజం అన్నప్పుడు సర్కారీపాత్ర ఎక్కువగాక తప్పదు. ఆ సర్కార్ ప్రజలెన్నుకున్నదైనప్పటికీ దాని కంట్రోల్ చిక్కులు పెడుతుందనే భయం వుండకపోదు. ఆ భయనివారణకై ప్రయత్నించడం అవసరం.

ప్రయివేటు కాలేజీలు పెట్టుకోవచ్చుననేసరికి కేరళలో వచ్చిన గొడవ, మైనారిటీ మత సంస్కృతి రక్షణ అనేసరికి అలీఘడ్ ఆందోళన వంటివి వచ్చి పడుతూనే వుంటవి.

కేరళ ప్రభుత్వం ప్రయివేటు కాలేజీల పట్ల ఔదార్యంతో ప్రవర్తించింది. అలీఘడ్ విశ్వవిద్యాలయ చట్టంలో కేంద్రప్రభుత్వం చేసిన మార్పు ఎంతో సామ్యంగా వున్నది. అనప్పటికీ కేరళ ప్రయివేటు కాలేజీల పెత్తందార్లుగానీ ముస్లిం సంకుచిత వాదులుగానీ తృప్తిచెందడంలేదు.

ఒకమాట అన్నామూ అంటే, సమయం వచ్చినపుడు దానిని ఖచ్చితంగా అమలు జరుపవలెను.

పశుగ్రాసం
(4 వ పేజీకొరవ)

మొక్కజొన్న దంటులోని ప్రొటీనులు 85 శాతము మాత్రమే జీర్ణమయ్యాయి.

సాధారణముగా రైతులు మొక్కజొన్న మొక్క బాగా ముదిరినతరువాత పొత్తులను తొలగించి, దంటును పశువులకు ఆహారముగా వుపయోగించుతారు. 'ఎస్. బి-21' తో పోల్చినప్పుడు దీనిలో పోషకపదార్థములు, జీర్ణమయ్యే పదార్థములు కూడా తక్కువగా వుంటాయి. అందుచేత పాడిపశువులు, బాగా పాల నిచ్చుటకు 'ఎస్. బి-21' వంటి పుష్టికరమైన గడ్డిగాదములను ఎక్కువగా పెంచాలి.

—— [ఐ సి. ఎ. ఆర్.]

హిందీచిత్రాలు
(9 వ పేజీ కొరవ)

చేసికోవడం ఈ చిత్రం కథాంశం. తల్లిని పలహాయిచ్చిన ఆ యువతిని తండ్రి స్మృతులు వెంటాడ్తాయి. అవన్నీ మరచిపోయి హాయిగా పెళ్ళిచేసికోమని స్నేహితురాలు సలహాయిస్తుంది ఒక యువకుడు ఆమె మనస్సు దూరగొంటాడు అతని సాన్నిధ్యంలో కూడా ఆమె తండ్రి జ్ఞాపకాల్లోనే కుమిలిపోతుంది. అమె జీవితాన్ని అంతగా ప్రభావితం చేశాడా తండ్రి. ఈ ఇతివృత్తం ఒక కొత్త ప్రయోగం. కమలేశ్వర్ రాసిన కథ చిత్రాధారం. ఇందులో తల్లిగా తుల్మిలాటల్ నటించింది.

వహీదారహ్మాన్ పోలిక లుగల ఈమె ప్రఖ్యాత రంగస్థలి నటి. ఈ చిత్రం నిర్మాత, దర్శకుడు శివేంద్రసిన్హా.

లండన్‌లో తీస్తున్న హిందీచిత్రం

తెలుగువాళ్ళు ఆంధ్రదేశానికివల్లి సినిమాలు తీయరు. కేరళ, తమిళనాడు ప్రకృతి దృశ్యాల్లో తెలుగు అమ్మాయి అబ్బాయి ప్రేమకలాపం జరిపింది, అది తెలుగుదేశమే ననుకోమంటారు. హిందీ వాళ్ళు ఈ దేశాన్నేవదలి పాశ్చాత్యదేశాల్లో చిత్రనిర్మాణం సాగిస్తున్నారు. అందుకు అనువుగా కథ అల్లుకుంటున్నారు. 'పసంద్ అప్నీ అప్నీ' అనే చిత్రం లండనలో నిర్మింపబడుతూంది. నిర్మాత, స్క్రీన్‌ప్లే సంభాషణల రచయిత బ్రిజ్ కత్యాల్ భారతీయుడే. కథ రాసింది, సహనిర్మాతగా వ్యవహరిస్తున్నది ఇంగ్లీయుడు డేవిడ్ జెఫిరీస్. లండనలో స్థిరనివాసం ఏర్పరచుకున్న ఒక యువకుడు ప్రేమలో పడ్తాడు- రీటా అనే ఆధునిక యువతితో. అతని ల్లి సీత అనే సనాతన సంప్రదాయబద్ధురాలైన యువతిని పెళ్ళాడమంటుంది. ఈ కథ లండనలోనే జరగాల్సిన అవసరంలేదుకాని ఏదో కొత్తదనం వుండాలికదా! పాపా ప్రేమాయణాన్ని జనం నచ్చకపోవచ్చు. ఇందులో సీత, రీటాగా సిమి ద్విపాత్రాభినయం చేస్తూంది. యువకుడుగా సమీర్ నటిస్తున్నాడు.

ఇంగ్లీష్ చిత్రంలో హిందీనటుడు

హిందీనటుడు దేవ్‌కుమార్ 'ప్రైజ్ ఆఫ్ లవ్' అనే ఇంగ్లీషు చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. యువకుల్లోని అశాంతిని ఆధారంచేసికొని లాభపడాలని ప్రయత్నించే ముఠాను పట్టుకునే ఇంటర్‌పోల్ ఏజెంట్‌గా నటిస్తున్నాడు. సౌత్ అమెరికా నటి అన్‌మేరీ నోరింగా నాయికగా నటిస్తూన్న ఈ చిత్రం ఎం. జి. ఎం. వారి విడుదల. రంగులచిత్రం.

గీతాదత్

గత 20 తేది కన్నుమూసిన మధుర గాయిని గీతాదత్ దాదాపు 6 వేల పాటలు పాడింది. హిందీ, బెంగాలి, మరాఠి, గుజరాతి, తెలుగుభాషల్లో పాడింది. నటి కావాలన్న ఆమె కోరిక నెరవేరలేదు. మొట్టమొదట ఆమె 1946 లో 'భక్తప్రహ్లాద'లో పాడింది. కాని ఆమెకు పేరువచ్చింది ఎస్. డి. బర్మన్ సంగీత దర్శకత్వం వహించిన 'దోబాయ్' లో. ప్రఖ్యాత నటుడు, దర్శకుడు, నిర్మాత గురుదత్‌ను పెళ్ళాడిన తర్వాత ఆమె యితరచిత్రాల్లో పాడడం మానేసింది. గురుదత్ మరణం ఆమెకు పెద్దషాక్. గురుదత్ బెంగాలీ చిత్రం 'గౌరీ' లో గీతా నటించింది కాని ఆ చిత్రం పూర్తికానేలేదు. ఆమె నటించిన మరొక హిందీచిత్రంకూడా మధ్యలో ఆగిపోయింది. ఒక బెంగాలిచిత్రంలో ప్రదీప్ కుమార్, అభిభట్టాచార్యతో ఆమె నటించింది. అదొక్కటే ఆమెను తెరపైచూపిన చిత్రం. ఇటీవల గీతా శ్రావ్యమైన కంఠం అరుదుగా వినిపిస్తూవచ్చేది. ఒక ప్యాడు కొత్తరకం పాటల్లో ఆమె జనాన్ని వూపేసింది.

చిత్రజగత్
(9 వ పేజీ కొరవ)

భూషణం, క్రిష్ణంరాజులు బయలుదేరటం ఏదో యింగ్లీషు చిత్రాన్ని గుర్తుకు తెస్తుంటాయి. కొంతవరకూ హాస్యాన్ని అందించటం జరిగింది. అంతవరకే. చిత్రంలో చెప్పుకోతగ్గదేమీలేదు.

'సంస్కార' చిత్రానికి సహకార దర్శకత్వం చెప్పించే శంగీతం శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని తీయటం ఆశ్చర్యమే! ఎందుకంటే- 'సంస్కార'కు గోల్డ్ మెడల్ రాగానే, అంతవరకూ 'నీతి - నిజాయితీ' చిత్రాన్ని గురించి ఏమీ తెలియని వారికి- కూడా 'సంస్కార' చిత్రానికి సహకార దర్శకత్వం, 'నీతి - నిజాయితీ'కి యిప్పుడు దర్శకత్వం వహిస్తున్నానని పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పారు. దాంతో చాలాంటివారిలో చాలా హై ఎక్స్‌పెక్టేషన్సు కలిగాయి. దాని ఫలితమే ఈ అభిప్రాయం.

కాలంమారింది!

వాసిరాజా ప్రకాశం నిర్మిస్తున్న 'కాలం మారింది' చిత్రం రష్ ఈమధ్య చూశాను. దాదాపు 13 రీళ్ళు పైగానే అయింది. ఒక హరిజన బాలికను, ఒక బ్రాహ్మణుడు పెంచవలసివస్తుంది-బాల్యకు యిష్టంలేక పోయినా!

ఆ పిల్లకు పెళ్ళీడొచ్చేసరికి యిబ్బందులు వస్తాయి. చివరకి నాటకం అంతా కోర్టులో ఆ పిల్లకు యింటికి తీసుకెళ్ళాడు. కథ యిప్పుడు చెప్పటం సంబడి కాదుకాని, చిత్రం చాలా నీటిగావుంది. రాజేశ్వరరావు సంగీతంకూడా బాగుంది విశేషమేమంటె ఆయన ఈ చిత్రంలో ఒక పాటకూడా పాడారు.

హరిజన సమస్యను రాజకీయసమస్యగా కాకుండా ఒక కుటుంబ సమస్యగా ఈ చిత్రంలో చిత్రించటంవల్ల ప్రతి ప్రేక్షకుణ్ని కదిలించవచ్చు.

సోంపేట డి॥ ము॥ కోర్టులో

O. S. 94 of 71 E. P. 11 of 72

యాదం గగ్గయ్య —డి హో.
తెల్లి వరనయ్య —జె డి.

ఈ నెంబరు ప్రతివాది బాకీవున్న డిక్రీ పయికం నగైరాలు రాబట్టే నిమిత్తం అమలు దాఖలు చేయగా వేలం నిమిత్తం 25-9-72 తేదికి వాయిదాపడినది. గాన ఆదినం ఉదయం 11½ గంటల లగాయతు సాయంత్రము 5 గంటలవరకు వేలముకాబడును. పాడదలచినవారున్నచో వచ్చి పాడుకొనవచ్చును.

ఆస్తి వివరం: శ్రీకాకుళంజిల్లా సోంపేట సబు రి॥ యిలాకా జలంత్ర తాలూకా సోంపేట గ్రామం మెయినురోడ్డు అవతల కారువనుంచి కంచిలికిపోవు రోడ్డు తూర్పు శ్రేణిలో 2 గదులుగానున్న పెంకుటిల్లు [తూ-ప] పొడవు 60 అడుగుల [ఉ-ద] పొడవు 19 అడుగులు అనగా 5 70 × 18 మీటర్లు అసెస్‌మెంటు నెం. 2408 డి. హో. వాల్యు రూ. 1000 Note fay all value. [తూ] క్షత్రియుల వర్గాలం [ప] బర్నా నగేశ్వరరావు వగైరాల ఖాళీస్థలం [ఉ] బజారురోడ్డు [ద] తెల్లి సింహాద్రి పెంకుటిల్లు.

షరా: ఈ ఆస్తి మానావరహో న్నంహమ్మ పేర తెల్లి వరనయ్య వగైరాలు 3-2-66 తేది వ్రాయించి యిచ్చిన రూ. 1000 లు ఆ॥ తనఖావత్రంతులో బడి వేలంకాబడవలెను.

—కురదా సన్యాసిరాజు, ప్లీడరు.



పల్లెల వార్తావళి (5వ పేజీ తరువాయి)

విద్యానగర్ రోటరీక్లబ్ ఒక ఉచిత వైద్యశాలను నెలకొల్పింది. డాక్టర్ శేషునాయుడు, డాక్టర్ శంకర్, డాక్టర్ పి. రమణయ్యగారలు తమ సేవలను ఉచితంగా అందచేయుటకు ముందుకొచ్చారు. ఈ వైద్యశాలను 5 తేది అమెరికా మిషనరి శ్రీమతి రూల్ ఓవర్‌డార్ఫ్ ప్రారంభోత్సవం జరిపారు. పిల్లలకు 'ట్రిపిల్ యాంటిజన్' ఇచ్చే కార్యక్రమంతో క్లినిక్ ప్రారంభమైంది. పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి ఈ ఉచిత వైద్యశాలకు కొన్ని మందులు బహూకరించారు. ఈ ఆస్పత్రి ఆదివారం తప్ప ప్రతిరోజా సాయంకాలం పనిచేస్తుందట. ఈ ఆస్పత్రి సేవలను పొందవలసిందిగా రోటరీక్లబ్ ఆ ప్రాంత ప్రజలను కోరుతున్నది.

విద్యానగర్‌లో ఒక ఆస్పత్రి వుంది. క్లబ్ వైద్యాలయం ఇంకో ముఖ్యకేంద్రంలో నెలకొల్పితే బాగుండేది కదా?

నీటికరవు అంటరాని తనాన్ని అదృశ్యం చేసింది!

వాలి ఏనాడూ ఎరుగని నీటికరవు. ఊళ్ళోని అన్ని బావులూ దాదాపు ఎండిపోయాయి. హరిజనవాడలోని బావిలో మాత్రం నీరుతరగలేదు. తొలుత గ్రామంలోని సవర్ణుల్లో కొందరు హరిజనవాడలోని బావిలో నీరుతెచ్చుకుంటే తక్కినవారికి హేళనగా వుండేది. మూడునాలుగు రోజులకు ఆ హేళన చేసినవాళ్ళే ఆ బావి నీళ్ళకు ఎగబడక తప్పలేదు! బ్రాహ్మణులైనా హరిజనుల నీళ్లు త్రాగుతారుకాని, మాలమాదిగలు ఒకరి నీళ్లు ఒకరు త్రాగరు. అంత ద్వేషం! కాని ఇప్పుడు ఇక్కడ ఆ భేదం మాసిపోయింది! నీటికరవు గ్రామంలోని అన్నికులాలను ఏకంచేసింది, అంటరానితనాన్ని అదృశ్యం చేసింది కీడులో మేలుగా, విచారంలో సంతోషంగా దీన్ని పరిగణించాలి!

వాతావరణం ఇట్లేవుంటే హరిజనవాడలోని బావికూడా నాలుగురోజులకు ఎండిపోకతప్పదు. తర్వాత గతి? పూర్వమెప్పుడో పూడిపోయిన బుగ్గబావి నొకదాన్ని గ్రామస్థులు బయటకు తీశారు. గ్రామస్థులే కొంతవరకు పూడిక తీశారు. ఈ బావిని లోతు, విశాలంచేసి, కట్టించి, పైపుల ద్వారా గ్రామానికి నీరు సరఫరా చేయగలిగితే శాశ్వతోపకారంగా వుంటుంది. జి. వ. సూపర్‌వైజర్ వచ్చి చూచిపోయాడు; ఎస్టిమేషన్ కూడా తయారైంది. ఇవంతా జరిగి మూడు మాసాలైంది. [illegible] కదలికలేదు కలెక్టరుగారు వెంటనే దర్యాప్తుచేసుకొని, నీటి కొరత తీర్చాలి.

—ఇది గంగా కొండయ్యగారి వార్త, విజ్ఞప్తి.

ముంగమూరు వలస పోవలసిందే!

గ్రామస్థులందరి మంచినీటికి ఆధారమైన, రెండు మైళ్ళలోని తోటబావి ఎండిపోయింది. గ్రామం చుట్టూ మూడు మైళ్ళలో చుక్కనీరులేదు. మనుషులం అట్లావుంటే, పశువుల ఘోష చూడలేకుండా వున్నాం. ఈ గ్రామానికి రక్షిత మంచినీటి పథకం 26-10-62 తేదిన ఆమోదింపబడింది. మేము పదేపదే ప్రార్థించడం తప్ప, పదేళ్ళనాటినా ప్రభుత్వానికి దయకలుగలేదు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనైనా దాన్ని బయటకుతీసి అమలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వారం రోజుల్లో వర్షం లేకుంటే ముంగమూరు వలసపోకతప్పదు.

—గ్రామస్థుల శ్రీ పి. శ్రీరాములు హెచ్చరిక ఇది.

వెలిగండ్ల కలరా

కావలితాలూకా వెలిగండ్లలో వాంతులు బేదులవల్ల ఇద్దరు మరణించారట. ఇది జూలై 31 తేది వార్త. ఇప్పటి పరిస్థితి తెలియదు. ఇది కలరా అని ప్రజలు భయపడుతున్నారట.

ఇప్పుడు దీన్ని కలరా అనడంలేదు. మొదట గాస్ట్రో ఎంటరైటిస్ అని పేరు పెట్టారు ఇప్పుడు అదికూడా మారిపోయింది ఒక్కసారి బేదీ, ఒక్కసారి వాంతి అయితేనే మనుషులు తేలిపోతున్నారు. ఈ వ్యాధి బీదల దాడి ఎక్కువగావుంది. వెంటనే సెలైన్ ఇవ్వకపోతే, ప్రమాదంగా మారుతుంది. పల్లెటూళ్ళలో సెలైన్ సౌకర్యంగల ఆస్పత్రులెన్ని వున్నాయి? కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనైనా వుందా? లేకుంటే వెంటనే కల్పించడం అవసరం. జిల్లా ఆరోగ్య వైద్యశాఖ ఈ కొత్తవ్యాధికి తగిన నిరోధక చర్యలు తీసుకోవడం, చికిత్సకు సౌకర్యాలు కల్పించడం అవసరం.

బసినేనిపల్లి ఎన్నిక

కోర్టు స్టేలతో ఆగిపోయివుండిన పంచాయితీ ఎన్నిక 1 తేది ప్రశాంతంగా జరిగింది. సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి వర్గం నతపోరినా, గ్రామస్థులు మాత్రం చింతంరెడ్డి వీరారెడ్డి వర్గాన్నే అభిమానించారు, వారిమీదనే విశ్వాసం వుంచారు. పదవి విషయంలో పెద్దాకూడా మోచెయ్యి చూపించే ఈవ్యామోహ పురోహితుల్లో వీరారెడ్డిగారు తానవైదొలగి, సర్పంచ్‌గా శ్రీ బసినేని వెంకటసుబ్బారెడ్డిని ఎన్నిక చేయించడం ఎంతో గొప్పగా, సంతృప్తనీయంగావుంది.

చాకచర్ల ఆందోళన

కోవూరు తాలూకా చాకచర్లను గూర్చి నిత్యం ఏదోఒక కాగితమో, కరపత్రమో వస్తుంటుంది. చలమల బాలకోటారెడ్డిని ఒక రావణాసురుడుగా చిత్రిస్తూ వ్రాయడం జరుగుతుంటుంది. అతను పేదలకు అన్యాయం చేస్తున్నాడని వ్రాస్తుంటారు.

ఇందులో నిజమేదైనా వుందా? కేవలం రాజకీయమైన ఆందోళనా? ఉన్నతాధికార్లు విచారించడం బాగుంటుంది.

వేపినాపి ఆరోపణ

ఒక టీచరు బదిలీ విషయాన్ని గూర్చి పి. రాజశేఖరరెడ్డి వ్రాస్తూ సమితి అధ్యక్షుని కక్షకు రాజకీయాలు, బి. డి. ఓ. అసమర్థత అని నిందిస్తున్నాడు. ఈబదిలీ ఎటువంటిదో, ఎందుకుజరిగిందో తెలియదు కాని, కొన్ని బదిలీలు మాత్రం కడుపు మండిస్తాయి. కాని రాపూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఆదెయ్య రాజకీయాలు తెలియని పెద్దమనిషి అని మా వ్యక్తిగతాభిప్రాయం. రాజకీయాలే తెలియనప్పుడు కుట్రతంత్రం ఎక్కడనుండివస్తుంది? అయినా ఆదెయ్య ఇటువంటి ఆరోపణలకుకూడా ఆస్కారమివ్వకుంటే ఇంకా బాగుంటుంది. బి. డి. ఓ. గారుకూడా మీరు భావిస్తున్న రకం అధికారి కాదని విన్నాము.

—

మాటకచేరి
(5వ పేజీ తరువాయి)

పథకంమీద ఒక సమగ్రమైన రిపోర్టు కూడా లేదు. దాన్ని గురించి పట్టించుకొన్నవాడే లేడు ఇప్పుడు విధిలేని పరిస్థితి యేర్పడి ఊళ్ళో పెద్దలు, కాలేజి లెక్చరర్లు అందరూ కలిసి మునిసిపల్ ఛేర్మన్‌గారిని వూదరబెట్టి కదిలించి, అందరూ పరుగులెత్తుతున్నారు. మహామనత వహించిన ప్రభుత్వం పోషిస్తున్న ఉపన్యాసాలు దంచడంలో నిమగ్నమైందేకాని యిప్పటికి దానికి దీమ కట్టినట్టులేదు. 35 వేల జనాభా ఎల్లానోతున్నారే అన్న స్పృహే లేదు! తలదుకొంటే 15 లక్షలు ఈ ప్రభుత్వానికొక లెక్కవక్కా? ఐదేళ్ళలో ఒక మంత్రిగారి టి. ఏ. బిల్లంత వుండదు. మంత్రిపదేళ్ళల కార్లకు పోసే పెట్రోలంతకాదు! అది పూర్తిగా యివ్వమని అడగడంలేదు. టికెం పెట్టమని వేడినింద నక్కలేదు. అప్పుగా యిప్పించమనండి చాలు. ఆ మాత్రంకూడా చేయలేకపోతే ఎందుకండీ ఈ ఛోటామోటా నాయకులు, యీ సోషలిస్టు సోషలిస్టు ప్రభుత్వాలు? మన శాసన సభ్యులకు నోళ్లలో నాలుకలుంటూవుంటే దబాయించి అడిగి సాధించుకోవడం తలకుమించిన పనికాదు. కావలి పౌరులకు యీ పాటిమేలు చేస్తే వాళ్ళ శాసనసభ్యత్వాలు సార్థకమౌతాయి, వాళ్ల రాజకీయ జీవితాలు సఫలమౌతాయి!

★ ★ ★

వేమనపై 'లివింగ్ అథారిటీస్' అనదగిన ముగ్గురిలో శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి గారొకరు కావడం నెల్లూరీయులకు గర్వకారణం. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగార్ల తర్వాత వేమనగూర్చి సాధికారంగా చెప్పగల పాండిత్యం మన మకోరెదే! రాళ్ళపల్లివారు సంప్రదాయబద్ధమైన దృష్టితో వేమనను పరిశీలిస్తే; నార్లవారు హేతువాదబద్ధంగాను, పాశ్చాత్యుల దృక్కోణం నుంచీ వేమనను పరిశోధించారు. ఈ రెండు Schools of thought మేలుకలయిక మకోరెది. నార్లవారు ఇంగ్లీషులో సంకలనం 'Vemana through Western Eyes' ను మరుపూరాయన తెలుగులోకి అనువదిస్తూ, ఫుట్‌నోట్సు క్రింద మరొక పుస్తకంమోయన మేటర్ అందించారు. ఆ ఫుట్‌నోట్సుకలే ఆయనకు వేమనపై వున్న అధికారాన్ని నిరూపిస్తున్నాయి.

పోతే-మకోరెకున్న మరొక అదనపు క్వాలిఫికేషన్ నోట్లో నాలుక! నార్లవలె కాదు; రాళ్ళపల్లివారికి శ్రోతలను మంత్రముగ్ధులనుచేసే శక్తి వుండికాని యిప్పుడాయనకు వేదికలెక్కే శక్తి లేదు. మన మకోరె శక్తికి రెండు వైపులా పదునే! వ్యాసం వ్రాసినా, ఉపన్యాసం చేసినా రెండూ సమప్రతిభతోనే సాగుతాయి. అందులోనూ వేమనపై ఉపన్యాసమంటే ఆయన ఒళ్ళే మరచి పోతాడు. తనకు నచ్చిన సబ్జక్టు తాను బాగా అధ్యయనం చేసిన విషయం, శ్రోతలు సమగ్రంగా అవగాహన చేసుకొన్న విషయం గనుక పెత్తనం చెలాయిస్తూ విహరించగలడు. కాబట్టే వేమన కవితారాజ్యానికి మకోరె మకుటంలేని మహారాజయ్యాడు! అయ్యాడుగనుకనే మొన్న రాజధానీ నగరంలో కీర్తిధ్వజం ప్రతిష్ఠించగల్గాడు. యువభారతి వారు నిర్వహించిన 'చైతన్య లహరి' సాహిత్యోపన్యాస పరంపరల్లో మకోరె వేమనోపన్యాసం జనాన్ని విపరీతంగా ఆకర్షించింది. ఏ సినీతారదర్శనం కోసమో, లేక ఏ రాజకీయ నాయకుని సభకు లారీల్లో ట్రాక్టర్లలో తోలగా వచ్చినట్లో దాదాపు నాలుగైదు వేల జనంతో సభాస్థలి కిటకిటలాడి పోయింది. రెండు గంటలసేపు 'పిన్‌డ్రాప్ సైలెన్స్'గా రెండు చెవులూ అప్పగించి మకోరె ఉపన్యాసం విని దంగైపోయారు. మరీ ఆ నెల్లూరు నుడికారానికి ఆనందపరవశులయ్యారట.

యువభారతి అంటే ఐదారేళ్ళ క్రితం నెల్లూరులో పాటకచేరీలు వగైరా సాంస్కృతిక కార్యక్రమాలు జోరుగా శేషగ్గా నిర్వహించి దరిమిలా చప్పచల్లారిపోయిన 'యువభారతి' కాదు. సారస్వతాభిమానులైన హైదరాబాదు యువకులు కొందరు స్థాపించి; అప్పుడప్పుడూ భారీయెత్తున సాహిత్యసభ లేర్పాటుచేస్తూ; ఫలానా కవిమీద, కావ్యంమీద ఫలానా ఆయన అథారిటీ అనిపించుకున్నవారిని, ఉద్దండ పండితులను పిలిపించి ఉపన్యాసాలిప్పించి సన్మానించి పంపించే ఉత్తమ సాహిత్య సంస్థ. అలాంటి సంస్థ సన్మానం, వేమనపై 'మాస్టర్' అన్న గుర్తింపు మకోరెకు లభ్యంకావడం మనకు గర్వకారణమేకదా!

—

ఇల్లు అమ్మబడును

84 అంకణములలో షుమారు 10 అంకణముల మిద్దె కట్టబడి, రెండువైపుల రాజవీధిగలది. షుమారు ధర రూ. 20,000 వివరములకు అదే యింటిలో,

యన్. యన్. రావు,
8/298 స్టోన్‌హౌసుపేట,
లక్ష్మీపురం - నెల్లూరు-2

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌను, పొగతోటలో 16/472 డోరు నెంబరు ఇల్లు అమ్మబడును. 48 అంకణముల స్థలములో 16 అంకణముల మిద్దె యిల్లు వివరములకు అదే యింటిలో విచారించవలెను.

ఆర్. వి. సుబ్బారావు.

బాలాజీ ఎంటర్‌ప్రైజస్

(హార్బరేన్ సర్వీస్ ఏజంట్సు)
అలంకార్‌లాడ్జి - ఫోను: PP 1075
కావువీధి - నెల్లూరు.

6-8-72 నుండి హైదరాబాదు హార్బరేన్ ప్రారంభమగుచున్నవి.

మీరు అంతదూరము వెళ్లకుండా మీకు సర్వీస్ చేయుటకు మేము సిద్ధముగానున్నాము.

గ్రామపంచాయతి కార్యాలయం, వెంకటగిరి; నెల్లూరుజిల్లా.

టెండరు నోటీసు

ఇందుమూలమున ఈ దిగువ సంతకముచేసినవారు తెలియచేయునది ఏమన వెంకటగిరి గ్రామపంచాయితీకి సంబంధించిన ఈ క్రింద తెలిపిన పనులు చేయుటకు మరియు వస్తువులు సప్లయిచేయుటకు సీల్డ్‌టెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచేగాని, లేక వారి అనుమతిపొందిన వారిచేగాని 25-8-72 తేది సాయంకాలము 4 గంటలలోగా స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరుదార్లు ఆయాపనులకు నిర్ణయింపబడిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలయును. ధరావతు సొమ్ము చెల్లించని మరియు సకాలమునందు రాని టెండర్లు నిరాకరించబడును. పూర్తి వివరములు పంచాయతి కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. ఎట్టికారణములు తెలువకనే ఏటెండరనైనా నిరాకరించు అధికారము పంచాయితీకి కలదు.

నెం.	పనిపేరు	ఎస్టిమేటుమొత్తం	చెల్లించవలసిన ధరావత్తు
1.	ఇంద్రమహల్‌నుండి పాళెంకోటరోడ్డు గ్రావెలరోడ్డుచేయుట	1650/-	77-50
2.	కాశీపేటలో అనెం వెంకటమ్మ ఇంటినుండి నదివరకు డ్రైను కట్టుట	1200/-	60-00
3	కాశీపేటలో కాసాతోట గేటువద్దనున్న బావికి ప్లాట్‌ఫారమ్ కట్టుట	800/-	40-00
4.	కాశీపేటలో కొడవలి సాంబయ్య ఇంటివద్దనున్న బావికి ప్లాట్‌ఫారమ్ కట్టుట	800/-	40-00
5	మంగనాంబారమ్మ గుడివద్దనుండి కార్ఖానావరకు డ్రైను కట్టుట	4980/-	249-00
6.	మూడుసాలెవీధి డ్రైన్‌వద్దనుండి వడ్లెవీధి కాలువవరకు డ్రైను కట్టుట.	3800/-	190-00
7.	సుంకరవారివీధిలోని బావికి ప్లాట్‌ఫారమ్ కట్టుట	400/-	20-00
8.	గురువులవారివీధిలోని బావిరిపేరు, మరియు ప్లాట్‌ఫారమ్ కట్టుట	520/-	26 00
9.	పెరుమాళ్ళస్వామి దేవాలయము నుండి కార్ఖానావరకు మెటల్‌రోడ్డు వేయుట	3600/-	180-00
10.	అవ్వాపోలిశెట్టి ఇంటినుండి మంగనాంబారమ్మగుడివరకు మెటల్‌రోడ్డువేయుట	1550/-	77-50
11.	వెంకటగిరి గ్రామపంచాయతి పబ్లిక్‌హెల్తు సిబ్బందికి 1972 సంవత్సరమునకు కాకి యూనిఫారమ్స్ చెప్పులు సప్లయిచేయుట	—	25-00
12.	వెంకటగిరి గ్రామపంచాయితీ ఎద్దులకు ఉలవలు సప్లయిచేయుట	—	20-00
13.	వెంకటగిరి గ్రామపంచాయితీ ఎద్దులకు ప్రతినెల నున్న సప్లయిచేయుట	—	10.00
13.	వెంకటగిరి గ్రామపంచాయితీకి సున్నము సప్లయిచేయుట	—	10-00

వి. కృష్ణయ్య, బి. వి.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు — వెంకటగిరి గ్రామపంచాయితీ.

గూడూరు వార్తలు

అరుంధతీయపాళెం
అగ్నిప్రమాదం

వరుణదేవుడు సరే అనుగ్రహించనే లేదు. దినుకు రాక జనం అల్లాడిపోతున్నారు. గోరుచుట్టుమీద రోకటిపోటన్నట్లు ఈ అవకాశమంటూనే అగ్ని దేవుడు అగ్రహించాడు, వాయు దేవుడు తోడయ్యాడు! గత 30 తేది సాయంకాలం గూడూరు అరుంధతీయపాళెం పరశురామ ప్రకయిపోయింది. 41 ఇళ్లు, రెండు పశువుల కొట్టాలు, మూడు గడ్డివాములు, నాలుగుపుట్లధాన్యం, జీవనాధారమైన కట్టెపెట్టె క్యాంతసామాన్లు వగైరాలు దగ్ధమైపోయాయి.

ఆరోజు మాతమ్మ తిరునాల. అరుంధతీయులందరూ పాలూనికి దూరంగాచేరి పొంగళ్లు గింగళ్లు పెట్టుకొంటూ ఆనందంగా వండగ చేసుకొంటున్న సమయంలో యీ ఘోరప్రమాదం సంభవించింది. ఆకాశమువ్వల నిప్పురవ్వలు యీ విపత్తుకు దారితీశాయని అనుకొంటున్నారు. నష్టం దాదాపు 21 వేలు వుండొచ్చునట. ఫైర్ స్టేషన్నుంది ఇంజన్లువచ్చి మంటలార్పడానికి ప్రయత్నాలు చేసినా ఫలితం శూన్యమైపోయింది. గాలి విపరీతంగా వీచడంవల్ల రాత్రి 8 గంటల వరకు మంటలు పూర్తిగా ఆర్పలేకపోయారు.

తాసిల్దారు ఎ. సుందరరామయ్య తదితర ఉద్యోగులు అరాత్రంతా అగ్నిబాధితులకు రక్షణ సౌకర్యాలేర్పాటు చేశారు గూడూరు లైన్స్ సంఘంవారు 250 మందికి భోజనసదుపాయాలేర్పరచారు. మర్నాడు మర్చెంట్స్ అసోసియేషన్ తరపున బొన్నా బాలయ్య, చక్రపాణి నాయుడు యిచ్చినవిమ్యం బాధితులకు పంచిపెట్టారు. అల్లారెడ్డిశ్యామసుందరరెడ్డిచేసిననహాయం, మూపిన ఔదార్యం ప్రశంసనీయం. ప్రతికుటుంబానికి ఒక్కొక్కచీర, 10 మోపుల కాపాకు, కాటిమాన్లు యిచ్చారు. రొయిరియన్లు, లయన్సు, కొందరుదాతలు చేతైన సహాయమందించారు, తోచిన సహాయం చేశారు.

రెక్కాడితేకాని డొక్కాడని జనం ఈ అరుంధతీయులు. అంతా బూడిదపాలై పోయి అగచాట్లపాలయ్యారు. తలా రవ్వంతయిచ్చి అందరూ ఆదుకోవలసిన సమయమిది.

రోటరీ నర్సరీస్కూలు

స్థానీయ పౌన్నలూరు శ్రీనివాసులురెడ్డి స్మృతిచిహ్నంగా రొటేరియన్లు ఒక నర్సరీ స్కూలు ప్రారంభించారు. పద్మశ్రీ కాల కృష్ణారెడ్డిగారు గత 31 తేది ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పౌన్నలూరు సనత్ కుమారరెడ్డి 3వేలు, శ్రీ గూడూరు శంకరరెడ్డి వెయ్యి రూపాయలు ఖరీదు చేసే బల్లలు, శ్రీ మొలకల నల్లారామారెడ్డి ఫర్నిచరు విరాళంగా యిచ్చారు. సభలో మరి కొన్ని విరాళాలు ప్రోగయ్యాయి. రోటరీ మాజీ ప్రెసిడెంటు డాక్టరు వి. భుజేంద్రరావు ఈ నర్సరీ స్థాపనకు చేసిన కృషిని వక్తలు శ్లాఘించారు. అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీనివాసన్ స్వాగతం చెప్పగా, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు శ్రీమతి దొడ్డ భాస్కరరెడ్డి పతాకోత్సవం, కార్యదర్శి శ్రీ వి. డి. రెడ్డి వందన సమర్పణం చేశారు.

కొత్త సింహాలు

లయన్స్‌క్లబ్ కొత్త కార్యవర్గ పదవీ స్వీకారోత్సవం విద్యుద్దీప కాంతులీనుతూ అర్భాటంగా జరిగింది. డాక్టరు పి. మధుసూదనశాస్త్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడుగా శ్రీసి. వి. కృష్ణయ్య, కార్యదర్శిగా శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి, కోశాధికారిగా శ్రీ ఎ. దశరథరామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. ఎల్. మదన మోహన్, డాక్టరు సి. ఆర్. రెడ్డి, శ్రీ బి. సుందరేశన్, రైన్‌టేమరీగా శ్రీ కె. ఎల్. రెడ్డి, టైల్‌ట్విస్టర్‌గా పి. వెంకటరమణయ్య, డైరెక్టర్లుగా సి. వెంకటేశ్వరరెడ్డి కె వి. సుబ్బరాయుడు, ఎస్ వి. రత్నం, పి. సత్యనారాయణ తిన్నికయ్యారు.

దొంగరవాణా

మద్రాసుకు దొంగసారాయి రవాణా విపరీతంగా జరుగుతూంది. కారులో డబేరేస్తే 3 వేలు లాభముంటుందట. కారు అడ్డోకే ప్రాణాలను లెక్కచేయకుండా దబాయించేస్తారు. ఈ కళలో అనేకమంది నివుణులు కొందరు మద్రాసునుండి దినుసులై ఈ ఎగుమతి వ్యాపారం సాగిస్తున్నారు. గత 31తేది ఎక్సయిజ్ ఇన్స్‌పెక్టరు శ్రీ ఎ. వి. రమణయ్య దిల్లకూరు సమీపంలో ఎం. ఎస్. ఎం. 6603 అంబాసిడర్ కారు పట్టుకుంటే 450లీ టర్ల నాటు సారాయి పట్టుబడింది. వి. పూర్ణచంద్రరావు అనే గుడివాడ వాస్తవ్యుడు, కె. రాజారావు అనే మద్రాసీయుడు అరెస్టయ్యారు. ఈ సారాయి రాపూరు కాలూకా జనవనవల్లెనుండి పోతుండినదట.

కాళిదాస కళా
నికేతన్ పోటీలు

కాళిదాస కళానికేతన్ 13వ వార్షికోత్సవం, పాటల పోటీలు గత 22, 23 తేదుల్లో వెంకటేశ్వరాలయంవద్ద జరిగాయి. పోటీలకు మద్రాసు, బరిస్సాల నుండికూడా వచ్చారు. తొలినాడు కాసిల్దారు శ్రీ ఎ. సుందరరామయ్య ప్రారంభోత్సవం జరిపారు; శ్రీ ఎల్ వి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ గాను బాషా, శ్రీ ముదివర్తి కొండమాదార్యులు, శ్రీ కదలవాడ శేషయ్య ప్రసంగించారు.

రెండవరోజు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వక్త. ఈ సంస్థ తలపెట్టిన సంగీత పాఠశాల స్థాపనకు కావల్సిన విధాలా సహాయపడ్డానని జనార్దనరెడ్డి అన్నారు. సినిమా సంగీత దర్శకుడు, సత్యంను సంస్థ ఉపాధ్యక్షుడు ఎం. నరసరాజు దుశ్శాలువాతో సన్మానించాడు, కార్యదర్శి వి. వ్యాకరరావు సన్మానపత్రం సమర్పించాడు. సినీనటి కుమారి నలీనా పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులిచ్చారు.

జనవాణి
(3వ పేజీకొనవ)

వాడు నారపరెడ్డి. అయన కవితాత్మకు ఇదే నా శ్రద్ధాంజలి.

వరంగల్ -ఉండేల మాలకొండారెడ్డి

* * *

గతవారం "మాటకవి"లో నారపరెడ్డిని గూర్చి, కవిత్వాత్మకమైన అయన అంతిమ గీతమూ చదివినవెంటిపోయాను; అణువణువూ గగుర్పొడిచింది. నారపరెడ్డి గారి రచనాసంపద నంతటిని శ్రమించి సేకరించినందుకు అభినందిస్తూ, అయన అముద్రిత కవితలను పుస్తకంగా వెలువరిందాలన్న అభిలాషను అభ్యర్థిస్తున్నాను. ఆ అభిలాషకు కార్యరూప మివ్వడానికి పాపిక్కాభిమానులు పూనుకోవాలి.

చీపురుపల్లి —వి. చంద్రశేఖరరావు
శ్రీకాకుళంజిల్లా

డి. సి. యం. చీరలు!!!

అందానికి, నాణ్యతకు, మన్నికకు నమ్మకమైన రంగులకు పేరెన్నికగన్నవి డి.సి.యం.చీరలు.

అన్నివిధాల సాటిలేనివి డి. సి. యం. చీరలు.

ట్రంకారూటియా, ఫుల్‌వాయిల్, హాఫ్‌వాయిల్ మరెన్నోరకాల చీరలు మావద్దగలవు.


మిల్లు నిర్ణయించిన ధరలకే మీకు లభించగలవు.

ఒక్కసారి మా షో రూమును దర్శించండి.

మీ సంతృప్తియే మా లక్ష్యం

డి. సి. యం. షో రూం

ట్రంకురోడ్డు — నెల్లూరు.



"సుఫల
15:15:15
నా పంటలను బంగారంగా
మార్చినట్టు-ఈ రజతోత్సవం
స్వర్ణోత్సవంగా మారాలి"

దేశస్వాతంత్ర్య రజతోత్సవ సమయంలో ఇది, అతను యదాలాపంగా విరిబుచ్చిన కోరికమాత్రం కాదు. దేశమంతటా సస్యవిప్లవానికి చేయూతనిచ్చిన వేలాది యువజన అభ్యుదయ కర్షకుల లాగనే. ఆయితే కాయడు దాని సుస్థిరతకు దోహదంచేయాలని అతను కంకణం కట్టుకున్నాడు నిజమే! సంకీర్ణరసాయన ఎరువైన సుఫల 15:15:15 ట్రాంబేయూరియాలను విజ్ఞతతో వినియోగించడంవల్ల ఇది సాధ్యపడింది. పండించేపంట ఏదైనాకానివ్వండి, సుఫల ట్రాంబేయూరియాల వినియోగంతో నిర్దిష్టప్రాంతంలో, నిర్దిష్టగడువులో ఫలసాయం-దిగుబడి అత్యధికమవుతుంది. అద్వితీయమైన అత్యధిక దిగుబడికి, మొట్టమొదట, ఎఫ్ సి ఐ వారిచేత మీనేల పరీక్ష చేయించండి



FCI
ఏరియా ఆఫీస్
దిఫెర్టిలైజర్
కార్పొరేషన్ ఆఫ్
ఇండియా లి.(ట్రాంబే యూనిట్)
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
5-10-173 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-4

Edited, Printed and Published by N. Sree Rama murthy at The Zamin Ryot Prees, 170 Thipprajuvari Street, Nellore (A.P.)